VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

రిజిష్టరు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: బుధవారం; జూన్ 23; 1954 ★ సంచిక 78

తూర్పు బెర్లిన్‌లో ఉత్తర కొరియా ప్రతినిధులకు స్వాగతం

బెర్లిన్, జూన్ 22.

జెనీవా సభలలో పాల్గొంటున్న ఉత్తరకొరియా ప్రతినిధివర్గానికి తూర్పు జర్మనీ వాయకులు ఘనమైన స్వాగతం ఇచ్చారు. అని తూర్పు జర్మనీ వార్తాసంస్థ తెలుపుతోంది.

దుగ్గిరాల ఉప ఎన్నిక ఓట్లు లెక్కింపు

తెనాలి, జూన్ 22

దుగ్గిరాల నియోజకవర్గ ఉప ఎన్నిక ఓట్లు లెక్కింపు నూర్పు ఈవాళ సాయంకాలం రాత్రి గంటలవరకు లెక్కించబడ్డ ఓట్లనుబట్టి, కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థులలో ఎవరు గెలిచినా కొద్ది వందల ఓట్ల తేడాతో మాత్రమే గెలవడం జరుగుతుందని తెలుస్తున్నది. ఇంకా ఏడు పోలింగ్ కేంద్రాలలోని ఓట్లను లెక్కించాల్సివుంది. (వి. వి.)

ఢిల్లీసందర్శించమని నెహ్రూ ఆహ్వానం : చౌ-ఎన్-లై ఆమోదం

గురువారం సాయంత్రం ప్రత్యేక విమానంపై జెనీవానుండి ఇండియాకు చైనా ప్రధాని రాక

చైనా ప్రధాని చౌ-ఎన్-లై

వివిధ సమస్యలపై భారత ప్రభుత్వ అభిప్రాయాలు వైఖరులు తెలిసినవే. ఈ ఇద్దరు రాజ్యాంగ వేత్తలు కలుసుకొని ముఖాముఖి చర్చించుకోవడం వలన భారత-చైనా దేశాలమధ్య స్నేహ సంబంధాలు ధృఢతరం కావలసిన ఇక్కడ భావించబడుతున్నది.

భారత - చైనా దేశాల స్నేహ సంబంధాలు ఈ క్రింది అయిదు సూత్రాలపైన ఆధారపడి ఉన్నాయి: ఒకటి: ఒక దేశ భూభాగంపై ఆ దేశ ప్రజల హక్కును గుర్తించడం, రెండు: ఒక దేశ సర్వ స్వతంత్ర హక్కును మరొకదేశం గౌరవించడం, మూడు: ఒక దేశంపై మరొకదేశం దురాక్రమణ చేయకపోవడం, నాలుగు: ఒకదేశ ఆంతరంగికవ్యవహారాల్లో మరొకరు జోక్యం కలుగచేసుకోకపోవడం, ఐదు: ఉభయ దేశాలు సరిసమానమైన హోదాతో శాంతియుతంగా ఒకదాని సరసన మరొకటి మనడం.

చైనాతో ధృఢతరమైన స్నేహ సంబంధాలు కలిగి ఉండాలనేదే భారత ప్రధాని నెహ్రూ ధ్యేయం.

విముక్తమైన ఫ్రెంచిస్థావరాలను తక్షణమే లీనం చేసుకోవాలని భారతప్రభుత్వానికి అభ్యర్థన

మాహే కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

తెల్లిచెరీ, జూన్ 22

ఫ్రెంచి ప్రభుత్వం 1814 ఒడంబడికను ఉల్లంఘించి పుదుచ్చేరికి సేనలను పంపించింది. కనుక ఇంకెంతమాత్రమూ విముక్తమైన ఫ్రెంచి స్థావరాలను లీనం చేసుకొనడానికి భారత ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు గైకొనాలని ఫ్రెంచి మాహేకమ్యూనిస్టుకమిటీ, కొట్టాయం మరుంబనాడు తాలూకా కమ్యూనిస్టు కమిటీ ప్రతినిధులు సమావేశం అయి ఒక తీర్మానం చేశారు.

ఫ్రెంచి మాహేమహాజనసభవారు నిన్న సాయంత్రం సమావేశమై పుదుచ్చేరికి సేనలను పంపించిన ఫ్రెంచిప్రభుత్వ చర్యను తీవ్రంగా నిరసించారు. దీన్నిబట్టిచూస్తే ఫ్రెంచి ప్రభుత్వంమున్ముందు ఇంకా ఎక్కువ సేనలను దింపే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం కలిగిస్తున్నారు. ఇటీవల పారిస్ చర్చలలో భారత ప్రభుత్వం అవలంబించిన వైఖరిని ప్రస్తుతించారు. ఇదుగో అదుగో అని కాలయాపన చేయడంలో ఫ్రెంచివారు సిద్ధహస్తులనీ, అందుకని వారితో జాగ్రత్తగా ఎట్టి చర్చలకూ దిగరాదనీ భారత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కలకటేర్లు మాహేలోకి ఒక వైర్లెస్ యంత్రాన్ని తీసుకొనిపోయి సెలవిచ్చినట్లు మహాజనసభ కార్యాలయానికి సమాచారం చేరింది.

మాహేలో ఫ్రెంచి అధికారులు మరో 20 మంది గూండాలను పోలీసు దళంలో చేర్చుకొని వారికి తుపాకుల ప్రయోగంలో శిక్షణ నిస్తున్నారు.

కారైకల్‌లో ప్రదర్శనలు

పలువురి అరెస్టు

కారైకల్, జూన్ 21

కారైకల్‌లో నేడు సంయుక్త సంలీనసంఘంవారూ, జవాహర్ యువజనసంఘంవారూ ప్రదర్శనలు జరిపారు. ఫ్రెంచిసేనలను ఉపసంహరించాలని, ఫ్రెంచి స్థావరాలు భారత భూమిలో సంలీనం కావాలని నినాదాలు చేస్తూ వీరు వివిధవీధులలో నడుస్తూంటే వందలాది ప్రజలు వీరిని అనుసరించారు.

కారైకల్ సంయుక్త సంలీన సంఘ సహాయకార్యదర్శి, కారైకల్ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడూ అయిన శ్రీ అంబికా సుందరమూర్తీ, కారైకల్ జాతీయ అభ్యుదయ యువజన సంఘ కార్యదర్శి శ్రీ శివసుబ్రహ్మణ్యాన్ని మరి అయిదుగురు వలంటీర్లని పోలీసులు అరెస్టుచేశారు. ప్రదర్శనల వెంటనున్న ప్రజలను పోలీసులు చెదరగొట్టారు.

పుదుచ్చేరిలో ప్రదర్శనలు

పుదుచ్చేరి, జూన్ 21

పుదుచ్చేరిలో నాలుగైదు వారాల నుంచీ అలుముకొన్న స్తబ్ధత నేడు తొలగిపోయింది. యువజన కాంగ్రెసు వారు భారత జాతీయ పతాకాలను చేతబట్టి "ఫ్రెంచివారు వైదొలగాలి, ఫ్రెంచి స్థావరాలు భారతదేశంలో సంలీనం కావాలి" అనే నినాదాలతో వీధులవెంట ప్రదర్శనలు జేశారు. ఈ ఊరేగింపు డూప్లే వీధిలో వున్న పోలీసు స్టేషను దగ్గరకు చేరగానే పోలీసులు వీరిని చుట్టుముట్టి ప్రదర్శకులను లాకప్పులో పెట్టారు. వారి వెంటనున్న ప్రజలను చెదరగొట్టారు.

ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమం

కర్నూలు, జూన్ 22

గుంటూరులో జూలై 5వ తేదీన ఆంధ్రహైకోర్టు ప్రారంభోత్సవం ఈ క్రింది కార్యక్రమం ప్రకారం జరుగుతుందని తెలుస్తోంది.

తొలుత ప్రార్థన, అనంతరం వేద పారాయణ, అటుపిమ్మట వందేమాతరం గీతగానం.

అదైనతర్వాత జూలై 5వ తేదీ నుంచి ప్రత్యేకాంధ్ర హైకోర్టును సెలకొల్పుతూ, ఆంధ్ర న్యాయమూర్తుల పేర్లను ప్రకటిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓబుళేంపల్లి పుల్లారెడ్డిగారు చదువుతారు.

తర్వాత ఆంధ్ర గవర్నరు నూతన న్యాయమూర్తులచేత ప్రమాణస్వీకారం చేయిస్తారు.

అటుపిమ్మట కేంద్ర దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ కైలాసనాథకట్జూ హైకోర్టు ప్రారంభోత్సవాన్ని నెరపుతారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి ప్రకాశంగారు, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాకాల వెంకట రాజమన్నారు, ఆంధ్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగార్లు వారి వారి ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారూ ఉపన్యసిస్తారు. అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ మెహర్ చంద్ మహాజన్ ప్రసంగిస్తారు.

ఆంధ్ర న్యాయశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు కృతజ్ఞత అభివందనాలర్పిస్తారు. జనగణమన గీతాలాపనతో కార్యక్రమం సమాప్తమౌతుంది.

హైకోర్టు ప్రారంభోత్సవానికి ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆహ్వానాలు పంపించారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులకు, పదవీ విరమణ చేసిన ఆంధ్ర న్యాయమూర్తులకు, ఆంధ్ర శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు, జిల్లా జడ్జీలకు మరికొంతమంది ప్రముఖులకూ ఈ ఆహ్వానాలు వెళ్ళాయని తెలుస్తోంది.

ఆంధ్ర న్యాయశాఖా కార్యదర్శి శ్రీ బుద్ధవరపు చిన్న నారాయణమూర్తి, డిప్టీ కార్యదర్శి శ్రీ వి. కామేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పి. నరసింహంగార్లు ఈ నెల 26 వ తేదీ ఇక్కడనుంచి బయలుదేరి గుంటూరు వస్తున్నారు. వీరు గుంటూరులో హైకోర్టు ప్రారంభోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు.

జులై 5 న సెలవు

హైకోర్టు ప్రారంభోత్సవాలకు లాయర్లు హాజరయే నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వం జూలై 5 వ తేదీని సెలవు దినంగా ప్రకటించింది. (వి. వి.)

నెల్లూరు పోస్టల్ డివిజన్ విభజించాలి

శ్రీ దేశముఖ్‌కు నెల్లూరు పోస్టల్ కార్మికుల వినతి

నెల్లూరు, జూన్ 21

నెల్లూరు పోస్టల్ కార్మికులు (యు. పి. టి. డబ్ల్యు) కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్‌కు నిన్న ఒక మెమొరాండం సమర్పించుతూ, నెల్లూరు పోస్టల్ డివిజనును రెండుగా విభజించాలని కోరారు. నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలలోగల 52 లక్షల మంది ప్రజలకు, 20 వేల చదరపుమైళ్ళ ప్రాంతానికి ఒకేడివిజన్ ఉండటం వలన నిర్వహణ చాలాకష్టంగా ఉందనీ, రెండు డివిజన్‌లుగా విభజించిన పక్షంలో పోస్టల్ పనివారికీ, ప్రజలకు కూడా ఇతోధిక సౌకర్యాలు కల్గించ వీలవుతుందని ఈ మెమొరాండంలో తెలియజేశారు.

శ్రీ దేశముఖ్ ఆంధ్రజిల్లాలు పర్యటించుతూ నిన్న ఇటీవికి వచ్చిన సందర్భంలో ఈ మెమొరాండం సమర్పించబడింది.

ప్రెస్ చట్టానికి హైద్రాబాద్ పత్రికల బలి

హైద్రాబాద్, జూన్ 21

అభ్యంతరకరమైన వ్యాసాలు ప్రకటించ లర్డ్డాయన్న నేరంపైన హైద్రాబాదు నుండి వెలువడుతున్న 'హమారా ఎద్దాం', 'అంగారా' అనే ఉర్దూ దినపత్రికల నుంచి, 5 వేలు ధరావతు కోరుతూ నికింద్రాబాదు సెక్యూరిటీ జడ్జి నేడు తీర్పు ఇచ్చారు.

'తాజియాన' అనే మరో ఉర్దూ దిన పత్రిక గురించి విచారించేందుకు హైకోర్టుకు పంపబడ్డది.

తుంగభద్రప్రాజెక్టు నిర్వహణపై బెంగుళూరులో ప్రధానచర్చలు

ఈ నెల 29-30 లలో ఆంధ్ర కేంద్ర మైసూరు ప్రభుత్వ ముఖ్యుల సమావేశం

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, జూన్ 22

తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణను గురించి ఆంధ్ర కేంద్ర మైసూరు ప్రభుత్వాల మధ్య ఈ నెల 29-30 లలో ఉన్నత స్థాయిన చర్చలు జరగనలవని తెలుస్తోంది. ఈచర్చలు బెంగుళూరులో జరుగుతాయి.

కేంద్రప్రభుత్వం తరఫున ప్రణాళికా మంత్రి శ్రీగుల్జారీలాల్ నందా చర్చలలో పాల్గొంటారు. ఆంధ్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు, ఉప ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారూ పాల్గొంటారు. మైసూరు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యా తదితర అధికారులూ పాల్గొంటారు.

డీలిమిటేషన్ కమిషన్

విశాఖలో సమావేశం

విశాఖపట్నం, జూన్ 19

ఈ దినం మధ్యాహ్నం 11 గంటల నుండి తిక్కవరపు లక్ష్మీనారాయణరెడ్డి సభాభవనంలో ఆంధ్ర నియోజకవర్గ నిర్ణాయక సంఘ సమావేశం జరిగింది.

చర్చల సందర్భంలో సంఘసభ్యులు శ్రీ అనంతశయనం అయ్యంగారు తిరుపతిని ఏక సభ్య నియోజక వర్గంగా చేయాలని, నియోజక వర్గంలో పెనుకబడిన జాతుల జాతం తక్కువగా నున్నప్పటికీ వారికొక సభ్యత్వం కేటాయించాలనీ అన్నారు. కాని సమావేశం ఈ సూచనను నిరాకరించింది.

ప్రభుత్వంవారు చిత్తూరు, కర్నూలు విశాఖ (పరవాడ) జిల్లాల నియోజక వర్గాలగురించి లేవదీసిన అభ్యంతరాలపై కూడా సమావేశం చర్చలు సాగించింది. అనంతరం సంఘ సభ్యుల అసమ్మతి సూచనలపై చర్చలు జరిగినాయి.

పుదుచ్చేరిలో ఫ్రెంచి సైనిక దళాలు

భారతశాంతిసమితి తీవ్రసరసన

న్యూఢిల్లీ, జూన్ 20

పుదుచ్చేరిలో ఫ్రెంచి సైనికదళాలు దిగడంపట్ల తన తీవ్ర అసమ్మతిని తెలుపుతూ, అఖిలభారత శాంతిసమితి కార్యవర్గం ఒక ప్రకటన చేసింది.

ఫ్రెంచి సైనికులను వెనువెంటనే పుదుచ్చేరి నుండి ఉప సంహరించుకోవాలన్న భారత ప్రభుత్వ కోర్కెను శాంతి సమితి కార్యవర్గం బలపరచింది.

కార్యవర్గం ప్రకటనలో ఇంకా యిలా ఉంది:

ఇండియాలో విదేశీవలస ప్రదేశాలు ఉండటం భారతజాతి సర్వస్వాతంత్ర్య హక్కుకూ, దాని భద్రతకూ భంగకరమని అఖిలభారత శాంతిసమితి భావిస్తోంది. ఫ్రెంచి వలసప్రాంతాలను ఇండియాలో సంలీనం చేయాలని శాంతిసమితి పదే పదే కోరింది.

కాని ఫ్రెంచి అధికారులు ఇండియాలోని తమ వలసప్రాంతాలను వదులుకొనేందుకు సిద్ధంగా లేరు. పారిస్‌లో ఇటీవల జరిగిన సంప్రతింపులకు జవాబు అన్నట్లు 1814 లో చేసుకొన్న ఒడంబడికకు విరుద్ధంగా ఫ్రెంచి ప్రభుత్వం తన సైన్యాలను పుదుచ్చేరికి పంపింది. ఫ్రెంచి ప్రభుత్వం - ఇండియాలోని తన వలస పరిశీలనను సుస్థిరం చేసుకోవాలనే దృష్టితోనే ఈ చర్యను తీసుకొన్నది.

తమ విముక్తికోసం, భారతదేశ సర్వస్వాతంత్ర్యహక్కుకోసం మహత్తర పోరాటాన్ని సాగించుకున్న ఫ్రెంచి ఇండియా ప్రజలకు అఖిల భారతసమితి తన శుభాకాంక్షలను తెలుపుతోంది. సామ్రాజ్యవాద రాజ్యాలకు అమెరికా పూర్తి అండ ఉన్నా నేటి పరిస్థితులలో మన దేశంలో విదేశస్థావరాలుండటం చాల ప్రమాదకరమైన విషయం. అవి ఆసియాప్రజల స్వాతంత్ర్యానికీ, భద్రతకూ ప్రమాదాన్ని చేకూరుస్తాయి.

ఫ్రెంచి ఇండియా ప్రజల స్వాతంత్ర్య పోరాటానికి ఇతోధికంగా సహాయ పడవలసిందిగా దేశంలోని శాంతికమిటీ లన్నింటికీ అఖిలభారత శాంతిసమితి విజ్ఞప్తిచేస్తోంది.

ఫ్రెంచి సైనికులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ భారత భూభాగంపై విదేశ సైన్యాలను వహించబోమని స్పష్టం చేస్తూ శాంతి కమిటీలు సభలు జరిపి, తీర్మానాలు చేసి వాటిని ఢిల్లీలోని ఫ్రెంచి రాయబార కార్యాలయానికి పంపాలని శాంతి సమితి కోరుతోంది.

ఢిల్లీలో మూడురోజులపాటు చౌ-ఎన్-లై మకాం

ప్రపంచ సమస్య లన్నింటిపై భారత-చైనా ప్రధానుల చర్చలు సంభవం

న్యూఢిల్లీ, జూన్ 22

చైనా ప్రధానమంత్రి శ్రీ చౌ-ఎన్-లై భారత ప్రధాని నెహ్రూ ఆహ్వానంపై గురువారం సాయంత్రం జెనీవానుండి ఇండియాకు వస్తున్నారు. చైనాప్రధాని ఢిల్లీలో మూడు రోజులపాటు ఉంటారని తెలుస్తోంది.

శ్రీ చౌ ఎన్ లైను జెనీవానుండి ఢిల్లీకి తీసుకొనిరావడానికి ఈనెల 28 ఉదయం 8.30 గంటలకు ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్ వారి ప్రత్యేక విమాన మొకటి బొంబాయినుండి వెళ్ళింది. ఈ విమానంలో ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయ కౌన్సిలర్ శ్రీ చెన్ జెనీవా వెళ్లాడు.

ఇండియాను దర్శించవలసిందిగా భారత ప్రధాని తరఫున శ్రీ కృష్ణ మీనన్ ఇటీవల జెనీవాలో చైనా ప్రధాని శ్రీ చౌ - ఎన్ లైను అభ్యర్థించినట్లూ, అందుకు ఆయన అంగీకరించినట్లూ తెలుస్తోంది.

శ్రీ చౌ-ఎన్-లై భారత ప్రభుత్వ అతిథిగా ఢిల్లీలోవుండే మూడురోజులు రాష్ట్రపతి భవనంలో మకాం చేస్తారు.

ప్రధాని చౌ-ఎన్-లైతో పాటు 30 మంది అధికారులు, సలహాదార్లు ఉంటారు. అయితే వారు ఆయనతో పాటు ఢిల్లీలో ఉంటారో లేక సరాసరి చైనా వెడతారో ఇంకా తెలియదు.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ శ్రీ చౌ-ఎన్-లై గౌరవార్థం ఢిల్లీలో విందుచేస్తారు.

చైనా ప్రధాన మంత్రి భారత మంత్రిని కలుసుకోవడం ఇదే మొదటిసారి. భారత - చైనా ప్రధాన మంత్రులు ఈమూడురోజులలో అనేక సార్లు సమావేశమై ప్రపంచ సమస్యలను గురించి చర్చించుకొంటారని తెలుస్తోంది. ఈ మహానాయకులిద్దరూ కొరియా, ఇండో చైనా, ఐ. రా. స. లో చైనాసభ్యత్వం మొదలుగాగల సమస్యలపై చర్చించి కొన్ని నిర్ణయాలకు వస్తారని తెలుస్తోంది.

బంజర్లు పంపిణీకోసం సర్వే సిబ్బందికి శిక్షణ

జిల్లా కలెక్టర్ల సమావేశంలో నిర్ణయం

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, జూన్ 23

బంజరు భూముల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా జరిగించే నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వం సర్వే సిబ్బందికి శిక్షణ నివ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రతి తాలూకాకు ప్రత్యేకాధికారులను నియమించాలని సంకల్పించింది.

రెవెన్యూమంత్రి కడప కోటిరెడ్డిగారు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, అనంతపురం, చిత్తూరు జిల్లాల కలెక్టర్లను నిన్న సాయంత్రం ఇక్కడ సమావేశపరిచారు. ఉపముఖ్య మంత్రి సంజీవరెడ్డి, విద్యామంత్రి పట్టాభి రామారావుగార్లు, రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఉన్నిదన్ రెవెన్యూ కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజుగార్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బంజర్లు పంపిణీకి కావలసిన సిబ్బంది విషయంలో మీరు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

అన్ని జిల్లాలలోనూ డిప్యూటీ సర్వేయర్లు సర్వేసిబ్బందికి శిక్షణ నివ్వాలని కూడ నిర్ణయించారు.

ప్రతి జిల్లాలోనూ 24 మంది సర్వేయర్లకు శిక్షణ నివ్వాలని, భూములు పంచే అధికారం తాసిల్దార్లకూ డిప్టీ తాసిల్దార్లకు ఇవ్వాని నిశ్చయించారు. ఈ సందర్భంలో కలెక్టర్లు ప్రత్యేక సిబ్బందిని అప్పగించాలన్నారు.

భూముల పంపిణీకిరాష్ట్ర ప్రభుత్వ భూములను ఆక్రమించినవారి నందరిని తొలగించాలని, ఇలా ఆక్రమించిన వారిలో అర్హులైన వారెవరైనా వుంటే వారిసంగతి కూడా అందరితోపాటే ఆలోచించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ పంపిణీలో భూమిని పొందిన వారు భూమి వారికి స్వాధీనం అయిన మూడు సంవత్సరాలలో దానిని సాగు చేయాలి. తనిపక్షంలో ప్రభుత్వం ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొంటుంది.

బంజర్లు పంపిణీ అన్ని జిల్లాలలో ఒకే సారి మొదలౌతుందని రెవెన్యూ మంత్రి కడప కోటిరెడ్డిగారు పత్రికలవారితో చెప్పారు. ఎస్టేట్లలో లాగడ సర్వే వ్యవహారాలలో చిక్కులు కలిగాయని ఇప్పుడా బాధ్యతను ప్రభుత్వమే చేపట్టింది కనక బంజర్లు పంపిణీ ముగిసిన తర్వాతే ఇప్పుడు శిక్షణ పొందిన సిబ్బందితో ఎస్టేట్లసర్వే యథకుగా సాగించడానికి వీలవుతుందని ఆయన అంటున్నారు.

ఆంధ్రశాసనసభ వాల్తేరులో సమావేశం అయినప్పుడు ఎస్టేట్లలో సర్వే కార్యక్రమం చాలామందకోడిగా సాగుతున్నదని ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ సభ్యులూ కడ తీవ్రంగా విమర్శించిన సంగతి 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

రెవెన్యూబోర్డు కార్యాలయం

మద్రాసులో వుంచినందుకు నిరసన

ఏర్పడే ఉదతపేచీ

కర్నూలు, జూన్ 21

ఆంధ్ర రెవెన్యూబోర్డు కార్యాలయం ఇప్పుడు మద్రాసులో వున్నది. జులై 5 నుంచి ఆంధ్రకు ప్రత్యేక హైకోర్టు ఏర్పడుతున్నందున ఈ మద్రాసు కార్యాలయం నుంచి జారీ అయే ఉత్తర్వులపై ఆంధ్ర హైకోర్టుకు అపీలుచేసుకొనే హక్కు వుండదు. కాబట్టి ఈ సమస్యను ఎలా పరిష్కరించాలా అని ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఇందుకు రెండు పరిష్కార మార్గాలు చూపుతున్నారు. ఒకటి: రెవెన్యూ బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రాంతానికి తరలించడం. అయితే ఇదిప్పుడప్పుడే సాధ్యంకాదని ఆంధ్ర ప్రభుత్వం భావిస్తున్నది. పోతే రెండవమార్గం ఒక నామమాత్రపు కార్యాలయాన్ని కర్నూలులో నెలకొల్పి ఈ కార్యాలయం నుంచే ఉత్తర్వులు జారీ అయే ఏర్పాటు చేయడం. ఈ రెండవ మార్గానే కొంత వరకు ఆచరణయోగ్యంగా వుందని ఆంధ్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. (వి. వి.)

కరాచీలో ఒకలక్షా 17 వేల దోపిడీ

పట్టపగలు నడిబజార్లో

కరాచీ, జూన్ 21

ఈనేల పట్టపగలు నడిబజారులో ఆయుధాలతో సన్నద్ధులై వచ్చిన నలుగురుదొంగలు కరాచీ ఫ్లోర్ మిల్లర్స్ యూనియన్‌కు చెందిన ఒకలక్ష, 17 వేల రూపాయలను దోపిడీ చేసుకుని పారిపోయారు.

ఈయూనియన్‌కు చెందిన ఇద్దరు వుద్యోగులు బాంక్‌లో జమకట్టుటకని ఈడబ్బును తీసికొని బయల్దేరారట. దారిలో ఈదొంగలు అకస్మాత్తుగా వారి పైనబడి, దోపిడీ చేసి, కారులోఎక్కి వారిపోయారట. ఎవరూ వెంబడించకుండా వుండేందుకు గాలిలోకి తుపాకులు కాల్చారట.

పోలీసులుఅనుమానంమీద ముగ్గురిని అరెస్టు చేశారు. కాని, ఇంతవరకూ డబ్బుఆచూకీ తెలియలేదు.

విశేషాలనుండవచ్చే సాహితీ రచనను దేనినీ నిషేధించరాదని పి. యి. యన్ అంతర్జాతీయ రచయితల 26 వ కాంగ్రెస్ తీర్మానించింది.

పంచవర్షప్రణాళికానిర్వహణకు మద్యనిషేధంరద్దుచేసినాఫరవాలేదనిప్రధానినెహ్రూ అభిప్రాయం

—మైసూరు విద్యామంత్రి వెల్లడి

మైసూరు, జూన్ 21

మద్యనిషేధాన్ని రద్దుచేసి అయినా సరే పంచవర్ష ప్రణాళికను విజయవంతం మొనరించాలని ప్రధాని నెహ్రూ అభిప్రాయపడుతున్నట్లు మైసూరు విద్యామంత్రి శ్రీ ఎ. జి. రామచంద్రరావు గారు చామరాజనగర కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మొన్న ప్రసంగిస్తూ వెల్లడించారు.

మద్యనిషేధ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం చేయబోయే నిర్ణయానికి రాష్ట్రాలన్నీ ఎదురు చూస్తున్నాయని ఆయన అన్నారు.

కొన్ని రాష్ట్రాలు ఆర్థికలోపంవల్ల పంచవర్ష ప్రణాళికను అమలు జరపలేక పోతున్నాయన్నారు.

మద్యనిషేధాన్ని రాష్ట్రం అంతటా అమలైనా జరపాలి లేదా ఇప్పుడు కొద్ది ప్రాంతంలో వున్నదాన్ని తొలగించనైనా తొలగించాలి అని మైసూరు కాంగ్రెసువారు వాదిస్తున్నారు. శ్రీ రామచంద్రరావుగారు ఈ వాదనను ప్రస్తావించి మైసూరులో ఇప్పుడు నాలుగైదు జిల్లాలలో మద్యనిషేధం అనల్లో వుందనీ, అయితే అక్కడ అది విజయవంతంగా అమలు జరుగుతోందని చెప్పడానికి వీలులేదని అన్నారు. ఆ ప్రాంతాలలో దొంగసారా కాపు ఉమ్మడంగా సాగుతోందన్నారు.

ఆంధ్ర బొంబాయి ప్రభుత్వాలు సారా అమ్మకాన్ని వ్యక్తులకు లేవాలని చేసిన నిర్ణయం, దొడ్డదారిన మద్యపాన నిషాచిని ప్రవేశపెట్టడంతప్ప మరొకటికాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇంతకీ కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యపై ఏం నిర్ణయం తీస్తుందో వేచి చూడాలని ఆయన కాంగ్రెసు కార్యకర్తలకు హితవు గరిపారు.

ఆంధ్ర హైకోర్టులో జులై 1 వ తేదీనుంచి కేసులు దాఖలు

కర్నూలు, జూన్ 21

ఆంధ్రహైకోర్టులో కేసులను, అర్జీలను జులై 1 వ తేదీనుంచి దాఖలు చేసుకొనడానికి ఆంధ్ర హైకోర్టు ప్రత్యేకాధికారి శ్రీ కోకా సుబ్బారావుగారు ఏర్పాట్లు చేశారు. జులై 5 వ తేదీన ఆంధ్ర హైకోర్టును ప్రారంభించిన తర్వాత ఈ అర్జీలను కేసులను అధికారరీత్యా దస్త్రాలలో చేరుస్తారు.

తాను ఉపముఖ్యమంత్రిగా ఉండటం మూలంగా ప్రజలకు సహాయం పడతానని భావించడం వలనలంగానే మంత్రివిదలకే రాజీనామా యిచ్చానని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. కె. పాటిల్ ఒక ప్రకటన చేశారు.

తాను ఉపముఖ్యమంత్రిగా ఉండటం వలన ప్రజలకు సహాయం పడతానని భావించడం వలనలంగానే మంత్రివిదలకే రాజీనామా యిచ్చానని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. కె. పాటిల్ ఒక ప్రకటన చేశారు.

1954 జూన్ 23 బుధవారం
జయ సంవత్సర
జ్యేష్ఠ బహుళ
సప్తమి ప. 12-22
పూర్వాభాద్ర ప. 2-53

విశాలాంధ్ర

23-6-54 బుధవారం

సుస్వాగతం!

భారత ప్రధాని నెహ్రూతో సంప్రతింపులు జరపడానికి రేపు మన దేశం రానున్న చైనా ప్రధాని చౌ-ఎన్-లైకి సుస్వాగతం!

ఉభయ దేశాల ప్రధానుల మధ్య మొట్టమొదటి సారిగా జరుగుతున్న యీ సమావేశం చైనా-భారత దేశాలమధ్య గల స్నేహ సంబంధాలను మరింత దృఢతరం చేస్తుందనడంలో ఎట్టి సందేహం లేదు.

60 కోట్ల జనభాగాల చైనా ప్రజారిపబ్లిక్, 36 కోట్ల జనాభా గల భారతదేశం ఆసియాలో ప్రపంచశాంతిని రక్షించేటందుకు సాగిస్తూన్న కృషి యీ సమావేశం వల్ల యినుమడించ గలదని ఆశిస్తున్నాం.

చైనా ప్రజా రిపబ్లిక్ అవతరించిన నాటినుంచీ, అమెరికన్ యుద్ధోన్మాదుల దురాక్రమణ చర్యలను ప్రతిఘటించడంలోను, అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడంలోను ప్రదర్శించిన ప్రజ్ఞ భారత ప్రజానీకంలో హర్షామోదాలను పొందింది. ఈ మధ్యనే ఉభయ ప్రభుత్వాల మధ్య జరిగిన టిబెట్ ఒడంబడిక భారత - చైనా దేశాల మిత్రత్వానికొక తార్కాణం. రెండు స్వతంత్ర దేశాలు సమానహోదాపై ఒండొరుల స్వాతంత్ర్యాన్ని గౌరవించుకొనే ప్రాతిపదికమీద సంప్రతింపులు జరుపుకొంటే, పరిష్కారసాధ్యం కానిదేమస్యే ఉండదని యీ ఒడంబడిక ఋజువు చేసింది.

భారత ప్రభుత్వం మొదటినుంచీ చైనాతో సత్సంబంధాలుంచుకోవడం, ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రజారిపబ్లిక్ అగ్రరాజ్యంగా గుర్తింపబడాలని ఎడతెగకుండా ఒత్తిడి చేయడం అభినందించదగ్గ విషయం.

చైనా ప్రజారిపబ్లిక్ స్థాపింపబడి నాలుగు సంవత్సరాలే అయినా, ఆర్థిక - రాజకీయ - సాంస్కృతిక రంగాల్లో ఆ దేశం సాధించిన విజయాలు భారత ప్రజల్ని ఆశ్చర్య చకితులుగా చేశాయి. కొద్ది రోజుల క్రిందటే ప్రకటించబడ్డ చైనా రాజ్యాంగం చట్ట ముసాయిదా 60 కోట్ల చైనాప్రజల ఐశ్వర్యాభివృద్ధులను గ్యారంటీ చేసే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదిక.

గత నాలుగు సంవత్సరాల్లో చైనానుంచి భారత దేశానికి, భారత దేశంనుంచి చైనాకు వెళ్ళివచ్చిన సుహృద్భావ సంఘాలు ఉభయదేశాల ప్రజల మధ్య స్నేహ సంబంధాలను దృఢతరం చేశాయి.

రేపు మనదేశానికి వస్తున్న చైనాప్రధాని భారత ప్రధానితో కలిసి మూడురోజులు అంతర్జాతీయ పరిస్థితులపై సంప్రతింపులు జరపడం నేటి ఉద్రిక్తపరిస్థితుల్లో శాంతి రక్షణ కంతైనా తోడ్పడ గలదు. ముఖ్యంగా, ఆసియాలో శాంతిని కాపాడ్డానికి కృషిచేస్తున్న దేశాలన్నీ "శాంతి వేశం దోహద మీయగలదని నమ్మటమి"గా ఏర్పడాలని లోగడ ఆశిస్తున్నాం.

కదిరిపట్టణంలో యువజన సంఘ అదర్శకృషి

వైజ్ఞానిక కార్యక్రమాలద్వారా ప్రబోధం

కదిరి, జూన్ 18

అనంతపురంజిల్లా కదిరిపట్టణ యువజన సంఘంవారు ఇటీవల 'ఆదర్శకృషి' అను నాటకం ప్రదర్శించారు. భూస్వామ్యభావం యొక్క చెడుతనం ప్రదర్శించి ఈ నాటకాన్ని 8 వేల మంది ప్రజలు చూశారు. నాటక ప్రదర్శన ప్రారంభంలో యువజన సంఘ నాయకులు శ్రీ లక్ష్మీనారాయణగారు, శ్రీ డి. దానమయ్యగారు యువజన సంఘ ఆశయాలను గురించి ప్రసంగించారు. యువకులెవరు కొత్తగా నిరుద్యోగం మొదలైన సమస్యలు పరిష్కరించి బడాలంటే యువకులందరు ఐక్యమై పోరాడాలని అన్నారు. యువజన సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధసంఘం కాదనీ, అన్ని రాజకీయాభిప్రాయాలు కల్గినవారు దీనిలో చేరవచ్చునని అన్నారు.

16 వ తేదీన యువజన సంఘ కార్యవర్గం సమావేశమై వైజ్ఞానిక పోటీలు జరుపుకుకు నిర్ణయించింది.

విజయనగరంలో

విజయనగరంలో యేర్పడిన నాగవంశపు వీధి యువజన సంఘం శ్రీ యస్. వి. రామారావుగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ కాళ్ళి పైడియ్య అధ్యక్షుడుగా, శ్రీ మురళీ అప్పారావు కార్యదర్శిగా, శ్రీ వద్దిల అప్పలస్వామి కోశాధికారిగ, మరి 7గురు సభ్యులుగ ఎన్నుకొన్నారు.

పెడనలో

కృష్ణాజిల్లా పెడన బ్రహ్మపురంలో బందరుతాలూకా యువజన సంఘం ప్రతినిధులు ఇటీవలజరిగింది. గతసంవత్సరం జరిగిన కృషినిగురించి నిర్మాణసమస్యను గురించి సభలో చర్చించారు. జిల్లా యువజనసంఘనాయకులు శ్రీ కరణం వేణి అచ్యుతరామయ్యగారు, కమ్యూనిస్టు నాయకులు కొండపల్లి సీతారామయ్య, కొసరాజు సుబ్బారావుగార్లు బహిరంగ సభలో ప్రసంగించారు. కప్పలదొడ్డి దళం వారిచే పెత్తందారు అను నాటకం ప్రదర్శింపబడింది. మూతన సంవత్సర కార్యవర్గానికి 11 మంది సభ్యులు ఎన్నుకొనబడ్డారు.

పెడన పట్టణ యువజన సంఘాన్ని పునర్నిర్మించుటకు తిరిగియువజన కార్యక్రమం ప్రారంభించుటకు ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

తాపేశ్వరంలో

తూర్పుగోదావరిజిల్లా తాపేశ్వరం గ్రామ యువజన సంఘం ఇటీవల సమావేశమై, స్థానిక పంచాయితీబోర్డువారు స్త్రీలకు మరుగుదొడ్లు నిర్మించాలనీ, తాటాకు యిళ్ళపైనా, వంటెల్లు బండ్లపైనా పన్నులు గట్టు చేయాలని కోరుతూ తీర్మానించారు.

పాక్-అమెరికా సైనిక సంధిని నిరసిస్తూనూ, తూర్పు బెంగాల్ గవర్నర్ పదవిని నిరసిస్తూనూ, భారత దేశంలోని ఫ్రెంచి స్థావరాలను భారత దేశంలో సంలీనం చేసుకోవాలని, రామమూర్తి కమిటీ సూచనలను అమలు జరుపుపాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

కంద్రిగూడెంలో

ప. గో. జిల్లా భీమవరం తాలూకా కంద్రిగూడెం గ్రామంలో యువకులందరు సమావేశమై యువజనసంఘాన్ని స్థాపించుకున్నారు. తాలూకా యువజన సంఘం కార్యదర్శులు శ్రీ గాదిరాజు శ్రీరామరాజు యువకుల సమస్యలను గురించి విపులీకరించారు. ఆ సభలో 5 గురితో కూడిన కమిటీ నొకదానిని ఎన్నుకొన్నారు.

పాక్-అమెరికా సైనికసంధి పట్ల నిరసన తెలుపుకును, తూర్పుబంగాల్ గవర్నరుపదవిపట్ల నిరసన తెలుపుతును, రామమూర్తి కమిటీ సూచనలను అమలుజరపాలని కోరుతును సమావేశం వారు తీర్మానించారు.

శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావుగారిపై కేసులు రద్దు

బందరు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు తీర్పు

మచిలీపట్నం, జూన్ 18

కృష్ణాజిల్లా నివితాలూకా కమ్యూనిస్టు కమిటీ సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావుగారిపై ప్రభుత్వం బనాయించిన వేలు వోలు కేసులో అవనిగడ్డ సబ్ మేజిస్ట్రేటు లోగడ విధించిన జాలుగు నెలల శిక్షను నిన్న జిల్లా బందరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు రద్దుచేశారు.

ప్రభుత్వం బనాయించిన మరో కేసు (వంకటవారాయణ హత్యకేసు,) కూడ లోగు సాక్ష్యాధారం లేదని ఉపసంహరించుకోబడింది.

1949 లో వెలువోలులో జరిగిన సంఘటనలను సాకుగా తీసుకొని క్రిమినల్ ప్రొసీజరు కోడ్లు 302,307,120 బి. వగైరా సెక్షన్లకింద శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావుగారిపై నేరం మోపబడింది. సంవత్సరానికిపైగా ఈ కేసు నడిచింది.

శ్రీ బాలభాస్కరరావుగారితరఫున శ్రీయుతులు యలమంచిలి బాగభూషణం, కావూరి మద్ది రామయ్య, రావి సుబ్బారావుగార్లు వాదించారు.

నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షోపన్యాసంలో చేసిన సూచన రూపొందడానికి యీ సమాకృషి చేస్తున్న దేశాలన్నీ "శాంతి వేశం దోహద మీయగలదని నమ్మటమి"గా ఏర్పడాలని లోగడ ఆశిస్తున్నాం.

కెన్యాలో 50,000 మంది నిర్బంధితులు

చర్చిమిషనరీ సొసైటీ వెల్లడి

లండన్, జూన్ 20

దౌర్జన్య చర్యలకు పూనుకొన్నారంటూ కెన్యా జాతుల వారిని 50.000 మందికి పైగా జైలులో పెట్టడమో లేదా డిటెయిన్ చేయడమో జరిగిందని చర్చి మిషనరీ సొసైటీవారు నిన్నటి దినం తెలియజేశారు.

వీరిలో చాల మందిని తమ వైపు ఆకర్షించి, నమ్మశక్యులనుకొన్న వారిని వీళ్ళెవంతో త్వరలోవిడిచి పెట్టేటట్లు చేయడానికి మిషనరీలు ప్రయత్నిస్తున్నారు.

డిటెయిన్ చేయబడిన వారు 'కెల్లవారు' 'బూడిదరంగువారు', 'నల్లవారు' అని మూడు తెగలుగా విభజించబడ్డారనీ, మౌ మౌ ఉద్యమంలో 'నల్లవారు' ఎక్కువ జోక్యం కల్గించుకొని పని చేస్తున్నారని మిషనరీ సొసైటీకి చెందిన ఒక ప్రతినిధి అన్నారు. "వీరిలో చాలమంది 'బూడిదరంగు'వారు. మౌ మౌ ఉద్యమంపై నమ్మకంతో చెడిపోయిన వ్యక్తులు. వీరిని మౌ మౌ ఉద్యమంలో మన్నించడానికి ప్రయత్నం జరుగుతున్నది" అని కూడా అతడు చెప్పాడు.

వీరిలో కొందరిని కోర్టులలో పెట్టి విచారించారు. ఆయా కేసులనుబట్టి జైలుశిక్ష విధించారు. కాని వీరిలో చాల మంది డిటెన్షన్ క్యాంపులలో వుంటున్నారు. ఇరుగేమన్ ప్రజాశికలు, అడవిని బాగుపరచడం, బాటలు వేయడం వంటి పనులలో నియోగింపబడ్డారు.

స్త్రీలలో కొందరు పురుషులకంటె ఎక్కువగా మౌ మౌ ఉద్యమంతో సంబంధం కలిగివున్నారని కూడ మిషనరీ సొసైటీ ప్రతినిధి తెలియజేశాడు.

"పునరావాస కార్యక్రమం ఎంత కాలం వరకూ నడిస్తుందో జోస్యం చెప్పడం కష్టం. కొన్ని సంవత్సరాలు పట్టవచ్చునేమో. మౌ మౌ ఆందోళన కారులు చెప్పే బూటకపు మాటలలోని అంతర్యాన్ని మెట్టు మెదటబట్టాయలు చేయాలి. ఇది అందరూ అంగీకరించిన విషయమే" అని అతడు చెప్పాడు.

"'నల్లవారు' ఇప్పుడప్పుడే తమ ఉద్యమాన్ని విరమిస్తారని అనుకోడానికి వీలులేదు. చాలకాలమైన తరువాతగాని వారు తమ చర్యలను విరమించరు" అని అతడు వివరించాడు.

'నల్లవారు' ప్రత్యేకంగా జైలుఖానాలలోను, క్యాంపులలోను వుంటున్నారు.

బ్రిటిష్ నౌకల సోదాకు ప్రభుత్వ నిరాకరణ

అమెరికా అభ్యర్థన తిరస్కృతి

లండన్, జూన్ 21

సముద్రయానం చేస్తున్న బ్రిటిష్ నౌకలను మరోదేశం తనిఖీచేయడానికి అంతర్జాతీయ సూత్రాల ననుసరించి కొన్ని సందర్భాలలో తప్ప అంగీకరించదని బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి సెల్విన్ లాయిడ్, కామన్సు సభలో ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పాడు.

గాతెమాలాకు వెళుతున్న బ్రిటిష్ నౌకలను సోదాచేయడానికి అనుమతించవలసిందిగా అమెరికా బ్రిటన్‌నుకోరింది. దీనిపై కామన్సు సభలో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు పై విధంగా జవాబీయగా సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు.

ఇంతకుముందు మరో ప్రశ్నకు జవాబు చెబుతూ లాయిడ్ యిలా అన్నాడు:

"గాతెమాలాకు బ్రిటిషు నౌకలు ఆయుధాలు చేరవేస్తున్నట్లు తెలిస్తే, ఆసమయంలో బ్రిటిష్ అధికారులు తగు చర్యలు తీసుకోడానికి అవకాశం లేకపోతే, అమెరికా నౌకలు బ్రిటిషు నౌకలను సోదాచేసి ఆపివేయడానికి అనుమతించుతారా" అని అమెరికా ప్రభుత్వం అమెరికాలోని బ్రిటిష్‌రాయబారిని అడిగింది.

ఫ్రాన్స్‌దేశంతో నేపాల్ స్నేహసంధి

ఖట్మండూ, జూన్ 21

త్వరలోనే నేపాల్ దేశం ఫ్రాన్సుతో స్నేహసంధిని చేసుకోవచ్చునని తెలుస్తోంది.

ఫ్రాన్సుతో ఇప్పటికే నేపాల్‌కు దౌత్యసంబంధాలు యేర్పడివున్నాయి. ఇండియాలోని ఫ్రాన్సురాయబారే, నేపాల్ కుగూడా రాయబారిగా వ్యవహరిస్తున్నాడు. అలాగే లండన్‌లోని నేపాల్ రాయబారే ఫ్రాన్సుకుగూడా రాయబారిగా వ్యవహరిస్తున్నాడు.

ఇండో చైనా సమస్యపై ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రధానుల సంప్రతింపులు

మెల్బోర్న్, జూన్ 21

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల ప్రధానులు రాబర్ట్ మెన్జీస్, సిడ్నీ హాలాండ్‌లు ఇవాట సమావేశమై పసిఫిక్ సమస్యలను గురించి చర్చించారు.

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో బ్రిటిష్ ప్రధానిచర్చిల్, విదేశాంగ మంత్రి ఈడెన్‌లు జరిపే చర్చలు ఇండో చైనా విభాగంపై ఎట్టి ప్రభావాన్ని కల్గించుతాయన్న విషయాన్ని వీరిద్దరూ చర్చించారట. తమ రెండు దేశాల సమష్టి దృక్పథాన్ని ప్రపంచానికి నొక్కి చెప్పడం గురించి చర్చించారట. అనేక విషయాలలో వీరిద్దరూ ఏకీభవించినట్లు తెలుస్తోంది.

యుగోస్లావియాకు విజయలక్ష్మి పండిట్ రాక

లండన్, జూన్ 21

ఐ. రా. స. అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేటిసాయంకాలం బెల్‌గ్రేడ్‌కు వచ్చిందని యుగోస్లావియా అధికార వార్తాసంస్థ "టాంజుగ్" ప్రకటించింది.

యుగోస్లావియా విదేశాంగ కార్యదర్శి తదితరులు శ్రీమతి విజయలక్ష్మిని ఆహ్వానించారు. యుగోస్లావియాలోని భారతి రాయబారి బి. ఆర్. సేన్ రోమునుండి ఇవాళనే ఇచటికి వచ్చాడు. ఆయన కూడా విమానాశ్రయంలో హాజరయ్యాడు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యుగోస్లావియాలో వారం రోజుల పాటు పర్యటించుతుంది.

యుగోస్లావియా వస్తూ త్రోవలో ఆమె స్విట్జర్లాండ్‌లో జ్యూరిచ్ విమానాశ్రయానికి వచ్చింది. ఇచట 24 గంటలసేపు ఆగింది. భారతీయోద్యోగులు తదితరులు ఆమెకు స్వాగతమిచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులు

హైద్రాబాద్, జూన్ 21

ఇంటర్మీడియటు పూర్తిచేసి, ఏ ఫ్యాక్టరీలోనైనా తర్ఫీదు పొందిన విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ ఈ సంవత్సరంనుంచి బ్యాచులర్ ఆఫ్ కెమిస్ట్రీ టెక్నాలజీ, బ్యాచులర్ ఆఫ్ కెమిస్ట్రీ ఇంజనీరింగ్ కోర్సులకు లాబీ చార్జీని గురించి విచారణ జరుపుతానని కూడ ప్రభుత్వం ప్రకటించింది. (వి. వి.)

భారతీయ కళపట్ల చైనా ప్రజల ఆసక్తి

హాంకాంగ్, జూన్ 21

పెకింగ్‌లో చైనా - భారత మిత్రమండలివారు ఏర్పాటుచేసిన భారతీయ చిత్రకళా ప్రదర్శనాన్ని వారం రోజులలో 18 వేలమంది చైనా ప్రజలు సందర్శించారని నవచీనా వార్తాసంస్థ తెలుపుతోంది.

ప్రాచీన బౌద్ధ విహారాలు, శిల్పాల ఫోటోలపట్ల చైనాప్రజలు అమితాసక్తిని చూపుతున్నారు. చైనాలోని బౌద్ధ విహారాలకూ, విగ్రహాలకు, శిల్పాలకు భారతీయ బౌద్ధశిల్పానికి ఎన్నో పోలికలు కనిపిస్తూండడంవల్ల వారిలో ఈ ఆసక్తి పెరిగింది.

భారత ప్రధాని చైనా ప్రజలకు బహూకరించిన దంతపు చదరంగబలం, భారత ప్రభుత్వ లాంఛనం చెక్కివున్న రాతి దీపస్థంభం, పాలరాతితో చెక్కిన తాజ్ మహల్, దంతపు నగిషీ సామాను చైనా ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి.

చైనా ప్రజల విదేశవ్యవహారాల సంఘంలో ముఖ్యంగా వుంటూన్న పావ్‌లి ట్సీ అనే ఆయన ప్రదర్శనంవద్ద నున్న అభిప్రాయాల పుస్తకంలో ఇలా రాశాడు:

"ఇక్కడ ప్రదర్శించిన వస్తువులన్నీ ఉత్తమ కళాఖండాలు. భారత-చైనా దేశాల లలితకళల మధ్య పోలికలు ఈ ఉభయదేశాల చిరకాల సంబంధ బాంధవ్యాలను నిరూపిస్తున్నాయి. ఈ ప్రదర్శనం ఉభయదేశాల మైత్రిని గాఢతం చేస్తుందనీ, చైనా కళాభివృద్ధికి తోడ్పడుతుందనీ ఆశిస్తున్నాను."

పెకింగ్‌లో భారత కళాప్రదర్శనం

చైనా-ఇండియా మిత్రమండలి ఆధ్వర్యాన

పెకింగ్, జూన్ 16

పెకింగ్‌లోని చుంగ్‌షాన్ పార్కులో చైనా- ఇండియా మిత్రమండలి ఆధ్వర్యాన భారతీయ కళల, వస్తుప్రదర్శనం ఒకటి ఏర్పాటు చేయబడింది. దీనిలో ఇండియా కళాకారుల చిత్రాల ప్రతులు, ప్రాచీన శిల్పాల, నగ్నాకారాల నమూనాలు, దంతపు నగిషీలు మొత్తం 300 కు పైగా వస్తువులు ప్రదర్శనలో వుంచబడ్డాయి.

చైనా-ఇండియామిత్రమండలి భారతదేశంలో పర్యటించినప్పుడు భారత ప్రభుత్వమూ, ప్రజాసంస్థలూ వారికి బహూకరించిన వస్తువులు ఈ ప్రదర్శనలో పేర్చబడ్డాయి.

చైనా ప్రజా విశ్వవిద్యాలయాధ్యక్షుడు పూ యూ-చాంగ్ ప్రదర్శన ప్రారంభసభలో ఉపన్యసించాడు. భారత రాయబారి శ్రీ ఎన్, రాఘవన్ ప్రదర్శనను ఏర్పరచినందుకై చైనా-భారత మిత్రమండలిని అభినందించాడు.

చైనా - ఇండియా మిత్రమండలి ఉపాధ్యక్షులు చెన్ హాన్-షెంగ్ చైనా ప్రభుత్వ విదేశాంగశాఖ, సాంస్కృతిక శాఖలలోని ప్రధానాధికారులు, పెకింగ్ డిప్యూటీ మేయరు ఎందరో కళాకారులు, రచయితలు ప్రదర్శన ప్రారంభసభకు వచ్చారు.

పలుదేశాల రాయబార కార్యాలయోద్యోగులుకూడా చాలమంది సభకు వచ్చారు.

పాటియాలా కాలేజీ విద్యార్థుల విజయం

యోగ్యతలను బట్టి ప్రవేశం ఇవ్వడానికి ప్రభుత్వం సమ్మతి

జలంధర్, జూన్ 21

పెప్సూ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం కల్పించుకొని పాటియాలా వైద్య కళాశాలలో, అనర్హులైన నలుగురు విద్యార్థులను నామినేట్ చేసినందుకు కృతి లేకుండా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులూ, ప్రజలూ సాగించిన పోరాటం ఫలించింది. (ఈ పోరాటానికి సంబంధించిన వివరాలు నిన్నటి 'విశాలాంధ్ర'లో ఇచ్చాం.)

ప్రభుత్వం తాను నామినేట్ చేసిన నాలుగు స్థానాలకు నష్టపరిహారంగా మరో నాలుగు స్థానాలు కేటాయించాలని విశ్వవిద్యాలయాధికారులను కోరింది. అందుకు వారు ఒప్పుకొనక పోయేటట్లయితే, ప్రభుత్వం తాను నామినేట్ చేసిన నాలుగు స్థానాలను రద్దుచేసి, యోగ్యతలను బట్టి విద్యార్థులకు ప్రవేశమిప్పించేటందుకు ముందుకు వచ్చింది.

విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఉన్నత విద్యావంతులు, కులీన కుటుంబాల యువకులు కూడా కేలో ఆంధ్ర ప్రభుత్వంలోరింది. రాయలసీమ ప్రాంతాలకు మేలుచేకూర్చే పరమార్థంతో తుంగభద్ర ప్రాజెక్టు ప్రారంభించబడింది కాబట్టి ఆ ప్రాజెక్టు ప్రాంతమంతా ఆంధ్రరాష్ట్రంలోకి చేర్చాలని ప్రభుత్వం తమనివేదికలో వాదించినట్లు శ్రీ బసవరాజుగారు చెప్పుడించారు.

ఆంధ్రదేశంలో మరొక మెడికల్ కాలేజీ

స్థాపించాలని ఆంధ్రరాష్ట్ర 20వ వైద్యమహాసభలో అభ్యర్థన

వాల్తేరు, జూన్ 20

"ఆంధ్రదేశంలో వైద్యసౌకర్యాలు చాల వెనుకబడి ఉండటం వలన మరొక వైద్యకళాశాల స్థాపించాలి. ఎక్కువ మంది డాక్టర్లను నర్సులను తర్ఫీదు చేయాలి" అని నిన్న ఇచ్చట ప్రారంభమైన 20 వ ఆంధ్రరాష్ట్ర వైద్య మహాసభ సమాఖ్య సందర్భంలో పలువురు ప్రముఖులు అభ్యర్థించారు.

కింగ్ జార్జి ఆస్పత్రిలో జరిగిన ఈ సభను ఆంధ్ర గవర్నరు శ్రీ సి. యమ్. త్రివేదీ ప్రారంభించారు. డాక్టరు ఇ. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. సుమారు 300 మంది ప్రతినిధులు సభకు వచ్చారు.

డాక్టర్ మల్లవరపు వెంకటకృష్ణరావు తమ ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసంలో ఆంధ్ర దేశంలో మరొక వైద్యకళాశాల స్థాపించవలసిన ఆవశ్యకతను వివరించి ఈ కళాశాల రాయలసీమలో ఉండటం సముచితమన్నారు. వైద్య పరిశోధన అత్యవసరమని, అయినప్పటికి ప్రస్తుత వైద్యకళాశాలలో పనిచత్తిడి వలన, తగుసౌకర్యాలు లేనందున అది సాధ్యపడటంలేదని అన్నారు. ఈ విషయంలో విశాఖపట్నం వైద్య కళాశాలకు ఇటీవల అన్యాయం జరిగిందనీ వేఠాలజీ డిపార్టుమెంటును అభివృద్ధి చేసే విషయం ఆలోచనలోకి కలచ్చి నప్పటికీ ఆకార్యక్రమం విరమించబడిందని అన్నారు. ఆరోగ్య భీమాపద్ధతిని ప్రవేశపెట్టడం తద్విధంగా తక్కువ ఆదాయం కలవారికి వైద్య సౌకర్యం కల్గించడం అవసరమని అన్నారు. ప్రతీ జిల్లాలోను క్షయ నివారణ కేంద్రాలు స్థాపించాలనీ, ఆంధ్రలోని సుమారు 20 వేల చదరపుమైళ్ళ ఏజన్సీప్రాంతంలో మలేరియా నివారణకార్యక్రమాన్ని గనుక నిర్వహించితే అప్రాంతంనుండి అపార సంపద, ప్రజల నివాస యోగ్య ప్రదేశం లభ్యమవుతుందని అన్నారు. మద్రాసు వైద్యచట్టాన్ని మన ప్రభుత్వం మార్చివేయాలనికూడా శ్రీ కృష్ణరావుగారు సూచించారు.

శ్రీ త్రివేది ప్రసంగం

మహాసభను ప్రారంభించుతూ గవర్నరు శ్రీ త్రివేది ఇలా అన్నారు.

ప్రభుత్వాన్ని వైద్య సదుపాయాల నభివృద్ధి చేయవలసిందని సభలోకోరిన కోర్కెలన్నీ చాల సముంజసమైనవే. అయితే అనేక పరిమితులవలన అవన్నీ ప్రభుత్వం సమకూర్చలేక పోతున్నది. ప్రభుత్వానికి ప్రజలనుండి వత్తిడికలుగుతు ఉండాలి. ప్రజాస్వామ్య విధానంలో పురోగమనం సాధ్యమయ్యే పద్ధతి యిదే. అయితే ఈ వత్తిడి మోతాదుగాను, సమంజసంగాను ఉండాలి.

డాక్టర్లందరు నేడు ఆమలు జరుగుతున్న పంచవర్ష ప్రణాళిక విజయం పొందడానికి సాయపడాలి. ఆంధ్రలో పంచవర్ష ప్రణాళిక పేరిట 56 51కోట్లు కేటాయించ బడ్డాయి. అందులో 6 కోట్లు, వైద్య ఆరోగ్య అభివృద్ధికి ఖర్చుపెట్టబడతాయి. ఇందులో 4 కోట్ల 50 లక్షలు పట్టణాల్లోను, పల్లెలోను మంచినీటి సరఫరాకు, మలేరియా నివారణకు తదితర విషయాలకు కేటాయించారు. ఈ డబ్బు ఏ విధంగా ఖర్చు చేయాలో వైద్య సోదరులందరు సూచనలిచ్చి సహాయపడాలి. డాక్టర్లు నారానికొకసారి పల్లెటూళ్ళకు వెళ్ళి అక్కడ శాస్త్రీయ చికిత్సా విధానం పెంపొందించాలి" అని అన్నారు.

అధ్యక్షుని ప్రసంగం

మహాసభాధ్యక్షులు డాక్టర్ ఇ యస్. రెడ్డిగారు ప్రసంగించుతూ నాల్గువేల రోగులకు మాత్రమే మొత్తం రాష్ట్ర మంతటిలోనూగల ఆసుపత్రులలో చికిత్స అవకాశం ఉందనీ దీనిని రెండింతలు చేసినప్పటికీ, ఇంకా కనీస అవసరాలకు దిగువనే ఉంటామని అంటూ వైద్య సౌకర్యాలను ఎంతో ఎంతో పెంపొందించ వలసిందని అన్నారు.

వైద్య కళాశాలలో సీట్ల కొరత గురించి చెబుతూ ఆంధ్రలోని రెండు కళాశాలలకు వచ్చిన దరఖాస్తులలో నూటికి 50 వంతులు తెలుగుగొట్టలవని వచ్చిందనీ, శ్రీ ఇ. ఎస్. రెడ్డి వెల్లడించారు.

రెండు సంవత్సరాల తర్ఫీదుతో హెల్తు అసిస్టెంట్లను తయారు చేయాలనే సూచనను ప్రస్తావించుతూ నర్సులవలనే వీరు డాక్టర్లకు సహాయకారులగ ఉండగలరని అన్నారు.

ఎక్కువ జీతాలు సౌకర్యాలు కల్గించి నర్సుల్ని పట్టణాలలో ఉన్నత విద్యావంతులు, కులీన కుటుంబాల యువతులు కూడా "చేరేటట్లు ప్రోత్సహించాలని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారు మహాసభ సందర్భంలో ఏర్పాటు చేయబడిన వైద్య ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆంధ్రలో మరొక వైద్య కళాశాల ఆవశ్యకత ఉందని అంగీకరించారు. గత సంవత్సరం 125 సీట్లు, ఈ సంవత్సరం 135 సీట్లు ప్రస్తుతం ఉన్న కళాశాలల్లో ఏర్పాటు చేయబడ్డాయనీ, విశాఖపట్నం వైద్యకళాశాల డిపార్టుమెంటుల స్థాయి పెంచే సమస్య గురించి కేంద్రముతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని చెల్లడించారు.

"కమ్యూనిజాన్ని తుడిచివేస్తాను"

థాయ్‌లాండ్ ప్రధాని ప్రకటన

బాంకాక్, జూన్ 21

కమ్యూనిస్టులగాను, కమ్యూనిస్టు సానుభూతిపరులుగాను అనుమానించబడే 10 వేలమంది ప్రజల పేర్లను థాయ్‌లాండ్ పోలీసులు సేకరించారని థాయ్‌లాండ్ ప్రధానమంత్రి మార్షల్ సైబూల్ సొంగ్రామ్ ఈవలే అన్నాడు.

థాయ్‌లాండ్‌కు హాని కలుగజేసే పనుల్ని ప్రారంభించడమేతడవుగా వీరందరూ అరెస్టుచేయబడకారని కూడా ఆయన అన్నాడు.

"నాకు చేతనైన విధానాలన్నీ వుపయోగించి కమ్యూనిజాన్ని తుడిచిపారవేస్తాను" అని సోంగ్రామ్ అన్నాడు.

గుడియాతం నుంచి శ్రీ నాడార్ పోటీ

మద్రాసు, జూన్ 21

ఉత్తరఆర్కాటుజిల్లా గుడియాతం నియోజకవర్గ ఉపఎన్నికలలో తాను పోటీచేయ సంకల్పించినట్లు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ వెల్లడించారు.

ఆయన తన నామినేషన్ పత్రాలను 24 వ తేదీన దాఖలుచేస్తారు. ఎన్నికలు ఆగస్టు నెలలో జరుగుతాయి.

గుడియాత్తం ద్విసభ్య నియోజకవర్గం. ఇక్కడనుంచి ఇద్దరు కాంగ్రెసు సభ్యులే ఎన్నిక అయారు. కాని వారి ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల న్యాయస్థానంవారు తీర్పు యిచ్చినందున ఇప్పుడా నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

కామరాజ నాడార్ ఎక్కడ నిలిచినా కమ్యూనిస్టుపార్టీ అతడిని ప్రతిఘటించి పోటీ చేస్తుందని పార్టీ ప్రతినిధి ఒకరు వారంరోజులకిందట ప్రకటించారు.

మొన్న తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గం సమావేశం అయి శ్రీ నాడారు గుడియాత్తం ఉప ఎన్నికలో అభ్యర్థిగా నిలబడు మంచిదికాదని నిర్ణయించింది. కాని శ్రీ నాడారు కార్యవర్గ అభిప్రాయాన్ని ఖాతరు చేయక పోటీకి నిలవాలనే తాను నిశ్చయించినట్లు ఇప్పుడు వెల్లడించారు.

ఫజులాలీ సంఘానికి ఆంధ్ర ప్రభుత్వ నివేదిక

తుంగభద్ర ప్రాజెక్టుప్రాంతాన్ని ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని సూచన

కర్నూలు, జూన్ 21

ఆంధ్ర ప్రభుత్వం ఫజులాలీ సంఘానికి అందించిన నివేదికలో కొన్ని ప్రాంతాలు తెలుగు ప్రాంతాలు కాబట్టి ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలనీ, మరి కొన్ని ప్రాంతాలను పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ఆంధ్ర ప్రాంతంతో కలపాలనీ కోరినట్లు సరిహద్దు నిర్ణాయకాధికారి శ్రీ బసవరాజుగారు నేడు పత్రికల వారితో చెప్పారు.

పరిపాలన సౌలభ్యంద్రష్ట్యా బళ్లారిలోని కొన్ని ప్రాంతాలను ఆంధ్ర రాష్ట్రానికి అప్పగించాలని ఈ నివేదికలో ఆంధ్ర ప్రభుత్వం కోరింది. రాయలసీమ ప్రాంతాలకు మేలుచేకూర్చే పరమార్థంతో తుంగభద్ర ప్రాజెక్టు ప్రారంభించబడింది కాబట్టి ఆ ప్రాజెక్టు ప్రాంతమంతా ఆంధ్రరాష్ట్రంలోచేర్చాలని ప్రభుత్వం తమనివేదికలో వాదించినట్లు శ్రీ బసవరాజుగారు చెల్లడించారు.

లేఖలు

దేవగుడి గ్రామాదులకు పోస్టాఫీసు అవశ్యకత

మహాశయా!

గత మూడుసంవత్సరాల నుండి జమ్మలమడుగు తాలూకా దేవగుడి, చలివెందుల, సున్నపురాళ్లపల్లె, పెద్ద దండ్లూరు, శిరిగేపల్లె, దానవలపాడు, పూ

నాట్లు తరుణంలో కూలిరేటు

రు. 1-8-0 లకు తగ్గరూడదని చింతలపల్లిసభ డిమాండు

చింతలపల్లి, జూన్ 17

నాట్లు తరుణంలో వ్యవసాయకూలీలకు కనీస కూలి రోజుకు 1-8-0 వుండాలని కోరుతూ ఇక్కడ జరిగిన రాజోలు తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యవర్గ సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. శ్రీ మామిడిశెట్టి వెంకట సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

రాజోలు తాలూకాలో ఈనాడు వ్యవసాయకూలీలు ఎదుర్కొంటూన్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు ఆమోదించారు.

నాట్లు తరుణంలో వ్యవసాయ కూలీలకు కనీస కూలి రోజుకు రు. 1-8-0 ఉండాలనీ, ఆమేరకు ఆంధ్ర ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలనీ, బంజరు భూములు పేదలకు పంచాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు.

వ్యవసాయకూలీ ఉద్యమం బలపరచాలనీ, గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి వ్యవసాయకూలీల కనీస కోర్కెలనుగురించి విపరంగా ప్రచారం సాగించాలనీ నిర్ణయాలు తీసుకొన్నారు.

పడమటి వాగుకు డాము కట్టి చెరువులకు నీరు అందించాలి

తిరువూరు తాలూకా ప్రజల తరపున అభ్యర్థన

తిరువూరు, జూన్ 20

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా రైతు నాయకులు శ్రీ సుంకర వీరభద్రరావు, హైదరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొండబోలు వెంకయ్యగార్లు ఇటీవల హైదరాబాద్ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు గారిని కలుసుకొని తిరువూరు మల్లమ్మ చెరువుల విషయమై ఒక మెమొరాండమును సమర్పించారు.

అందులో యీ దిగువ వివరాలు పేర్కొన్నారు:

తిరువూరు 7 చెరువులకు నీరు అందించే హైదరాబాద్ ఏరియాలో నున్న పడమటి వాగుకు కట్టబడియున్న "రాతికట్టు" శిథిలమై నీరు వృథాగా పోతూంది. ఆంధ్ర ప్రభుత్వం కొత్తగా ఒక డాము కట్టుటకు నిర్ణయించి ఎస్టిమేట్లు వేసిందని రెండు ప్రభుత్వాల యింజనీర్లూ ఆ ప్రదేశాన్ని పరిశీలించి ఆంధ్రప్రభుత్వం హక్కును అంగీకరించారని, కాని వ్రాత పూర్వకంగా అనుమతి రానందున నిర్మాణం చేయుట ఆలస్యమౌతూందని, వెంటనే ఆర్డర్లు యివ్వాలని కోరారు.

ఆంధ్రప్రభుత్వం పంపిన రిపోర్టు తమకు అందిందని, డాము ఆంధ్ర ప్రభుత్వం నిర్మించుకునేందుకు ఎట్టి అభ్యంతరం లేదని, కాని నీటిముంపుకు పరిహారం యివ్వవలసి వుంటుందని, త్వరలో ఎస్టిమేట్లు తయారుచేసి రెవెన్యూ డిపార్టుమెంటుకు పంపుతామని డిప్యూటీ చీఫ్ ఇంజనీరు రాయబారులకు తెలియజేసారు.

వియత్‌నామ్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం ఈయాలని, బావ్‌దాయ్ నేడు పకటనలో విజ్ఞప్తి చేశాడు.

తక్కావి అప్పులు కాజేసిన పట్వారి

కామారెడ్డితాలూకా పొందుర్తి, సివాయపల్లి గ్రామాల్లో

కామారెడ్డి, జూన్ 20

నిజామాబాదుజిల్లా కామారెడ్డి తాలూకా పొందుర్తి, సివాయపల్లి గ్రామాల్లోని రైతులు గత సంవత్సరం అధికవర్షాలవల్ల మెరక భూముల్లో ఇతర పంటలు ఏవీ పండించటానికి వీలులేక మెట్టవరి వేశారు.

వరిసాగుచేసినట్లుగా జమాబందీ కాగితాలలో పట్వారి నమోదుచేయించినట్లు తెలుస్తున్నది. యితర మాగాణి భూములపై విధించిన శిస్తునే వీటిపై విధించారనీ చెప్పుతూ స్థానిక పట్వారి వసూళ్ళకు నిర్బంధిస్తున్నారు.

గత సంవత్సరం ప్రభుత్వం తక్కావి అప్పులనైన ఎరువులు యిచ్చింది. సంవత్సరం ఆఖరులో వసూలు చేయాల్సిన యీ తక్కావి అప్పులను ఆరునెలల ముందే పీడించి పట్వారీవసూలు చేసి తన జేబుఖర్చుకు ఉపయోగించుకొని ఇంతవరకు తహసీల్‌లో ఆ రొక్కం దాఖలు చేయలేదని తాలూకా రైతుసంఘకార్యదర్శి శ్రీ గోపాలరెడ్డిగారు వ్రాస్తున్నారు.

తుని పంచాయితీ బోర్డులో ముగ్గురు పనివారి తగ్గింపు

కార్మిక సంఘం నిరసన

తుని, జూన్ 19

తుని పట్టణ జనాభా పెరుగుతున్న పరిస్థితిలో పంచాయితీ బోర్డు కార్మికులను ఆదనంగా నియమించ వలసి ఉండగా ఇటీవల ముగ్గురు కార్మికులను అధికారులు తగ్గించారు.

పంచాయితీ బోర్డు కార్మిక సంఘం ఇటీవల సమావేశమై పట్టణంలోని మురికి నీటిబండ్లపై పనిచేయువారిని, ఒక గొడ్ల కాపరిని తగ్గించినందుకు అసమ్మతి తెలుపుతూ, వెంటనే వారిని పనిలో చెల్టుకోవాలని కోరుతూ తీర్మానించారు.

ఈ తీర్మానాన్ని 19వ తేదీన పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి సమర్పించుతూ కార్మికసంఘం తరపున శ్రీ పిట్ల అప్పారావు, శ్రీ ఇనుగంటి నారాయణరావు, శ్రీ తుమ్మలపల్లి పోతయ్య, గంజేటి అప్పారావుగార్లు రాయబారం వెళ్ళారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఈ సమస్యనుగురించి సావధానంగా విని ఈతొలగింపును త్రుటవుప్పానికసంస్థల ఇన్‌స్పెక్టర్‌నుండి వచ్చిందని, తాను గూడా పనివారిగురించి పై అధికారులకు వ్రాస్తానని వాగ్దానంచేశారు. తొలగించబడిన కార్మికులు నాల్గుసంవత్సరాలుగ పంచాయితీలో పనిచేస్తున్నారు. ఇప్పుడున్నవాటికితోడు మరి ఐదు ముగ్గుకి నీటి బండ్లను ఆదనంగా వేయాలని హెల్త్ ఇన్‌స్పెక్టరుగారు రిజీవతే ప్రతిపాదన పెట్టారు. ఈ ప్రతిపాదన ఆలోచించుటకు బదులు పై అధికారులు కార్మికులను తగ్గించారు.

చదవండి!

"సోషలిస్టు విప్లవానికి కావలసిన సన్నద్ధతయే ప్రజాతంత్రవిప్లవం. ప్రజాతంత్ర విప్లవంలో తప్పనిసరిగా వుండే ధోరణియే సోషలిస్టు విప్లవం" కామ్రేడ్ మావో

చైనా రాజ్యాంగానికి ప్రతిపాదించబడిన సవరణలకు ప్రాతిపదిక యవదగిన యీ సూత్రీకరణ రచయిత సంపూర్ణ స్వరూపాన్ని తెలుసుకోవాలంటే:

చైనా విప్లవం - మావో

రచన: చెన్‌పోటా

80 పేజీలు ఒకరూపాయి వెల: 0—12—0

ప్రతులకు: (పోస్టేజి అదనం)

విశాలాంధ్ర ప్రచురణలు, బుక్‌డిపో, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్

ఉస్మానియా కాలేజీ లైబ్రరీ ప్రారంభోత్సవం

కర్నూలులో డాక్టర్ జకీర్ హుస్సేన్‌చే

కర్నూలు, జూన్ 20

అలిగఢ్ విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డాక్టర్ జకీర్ హుస్సేన్ నేటి సాయంకాలం ఉస్మానియా కళాశాల లైబ్రరీ, ఆసెంబ్లీ హాలులను ప్రారంభోత్సవం చేశారు. ఉస్మానియా కళాశాల హిందూ ముస్లిం విద్యార్థులను మాపక, రెండు మతాల విద్యార్థులూ ఉపయుక్తపడుతున్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ శ్రీ జకీరుహుస్సేన్ ఇలా అన్నారు: "భారతదేశంలో ముస్లిములకు స్థానంలేదని స్వతంత్ర భారత దేశంలో వారికి భవిష్యత్తులేదని కొందరు మహానుభావులు చెబుతూ వచ్చారు. కాని ఉస్మానియా కళాశాల, దక్షిణదేశంలో నెలకొల్పబడిన తదితర విద్యాసంస్థలూ ఇట్టి ఊహాలన్నీ కేవలం అబద్ధాలని రుజువు చేశాయి."

కళాశాల లైబ్రరీలో వివిధ ఉర్దూ గ్రంథాలను సేకరించి వుంచాలనీ, ప్రత్యేకంగా దక్షిణ భారతదేశమునకు చెందిన చారిత్రక గ్రంథాలను, సాహిత్యగ్రంథాలను సేకరించాలని డాక్టరు హుస్సేను తమ ప్రసంగంలో కోరారు. కళాశాల అసెంబ్లీ హాలు విద్యార్థులను వక్తలుగా తయారు చేసేందుకు ఉపయోగపడగలదని తాము శిస్తున్నామని అన్నారు.

గుడివాడ ఫ్యాక్టరీ కార్మికుల వేతనాలు

లేబరు ఇన్‌స్పెక్టరు వింత వైఖరి

గుడివాడ, జూన్ 20

గుడివాడలో మొత్తం 17 బియ్యపు మరలలో సుమారు 300 మందిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. చట్టరీత్యా వీరికి రోజుకు 1-0-0 యివ్వాలి. కాని యజమానులు 0-12-0 మాత్రమే యిచ్చి 1-0-0 యిచ్చినట్టు రిజిష్టర్లలో వ్రాసుకుంటున్నారు.

కార్మికులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఫ్యాక్టరీ కార్మిక సంఘం లేబరు ఇన్‌స్పెక్టరుగారి దృష్టికి తెచ్చిరు. 1-0-0 మాలీ అమలుజరిపించాలని, రేటు ప్రకారం గతంనుండి యివ్వాలేదన ఆదనపు వేతనాలు కూడా యిప్పించ వలసిందని కోరారు. వివాదం సూక్ష్మరస్యంగా పరిష్కరించబడుటకు వీలుగా ఈ ఆదనపు పైకం ఈ సంవత్సర ప్రారంభంనుండి (1954 జనవరి నుండి) యిస్తే చాలునని కార్మిక సంఘం తెలిపింది. లేబర్ యిన్‌స్పెక్టరుగారు ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం 1-0-0 వేతనం అమలుజరుపవలసి వున్నదని ఒకప్రక్క అంగీకరిస్తూనే - ముదరా యివ్వవలసిన వేతనాలు కార్మికులకు వచ్చేటట్లు చేయకుండా యజమానుల వాదనల ననుసరించి వారు వ్రాసిందే చూడు ఆధారం అనిచెబుతూ జూన్ నెల 1వ తేదీనుండి మాత్రమే 1-0-0 వేతనం అమలు చేయిస్తామని అంటున్నారు. ఫ్యాక్టరీ చట్టాన్ని అమలుజరిపించవలసిన లేబరు ఇన్‌స్పెక్టరుగారు, యజమానులు చట్టరీత్యా జీతాలు అమలు జరుపుటలేదని అంగీకరించుతూనే ఈవిధంగా చేస్తున్నందుకు కార్మికులు తీవ్రనిరసన తెలుపుతున్నారు. చట్టరీత్యా యివ్వవలసిన వేతనాన్ని 1954 జనవరినుండి అమలు చేయించాలని కోరుతున్నారు.

(వి. వి.)

హైద్రాబాదులో భూదాన ఉద్యమం

లక్ష ఎకరాలలో 90 వేల ఎకరాల పంపకం

హైద్రాబాద్, జూన్ 21

భూదాన ఉద్యమంద్వారా ఇప్పటికి లక్ష ఎకరాలకుపైన సేకరించబడిందనీ, దీనిలోనుంచి 90 వేల ఎకరాలు పంచబల్సి వున్నదనీ, ఈపనిని నిష్పాక్షపాతంగా చుటకు అవసరమైన పద్ధతినింగు ఈసంవత్సరం ఆగస్టులోపల ఇవ్వవలసిందనీ హైద్రాబాదు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామానందతీర్థ, భూదాన ఉద్యమం ఫలానా లందరూ ఈ పద్ధతినింగులో చేరాలనీ ఒక విజ్ఞప్తి చేశారు.

సముద్రపు పోటువల్ల వేల ఎకరాల పంటనష్టం

13 మైళ్లు కట్ట నిర్మించి ఆదుకోవాలని అభ్యర్థన

చల్లపల్లి, జూన్ 19

సముద్రపుపోటువల్ల నష్టపడుతూన్న దివితాలూకా సముద్రపువార గ్రామాలలోని వేల ఎకరాల పంటభూములను 13 మైళ్ళు కట్ట నిర్మించి కాపాడాలని కోరుతూ నిన్న జరిగిన సారలగొంది గ్రామ రైతుసంఘ సమావేశం తీర్మానించింది.

కృష్ణాజిల్లా దివితాలూకా సారలగొంది గ్రామరైతుసంఘ సర్వసభ్య సమావేశం శ్రీ తుమ్మ బలరామయ్యగారి అధ్యక్షతను నిన్న జరిగింది.

ఈనాడు రైతాంగాన్ని ఎదుర్కొంటున్న వివిధసమస్యలపై సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు ఆమోదించారు.

దివి తాలూకా గుల్లలమోద గ్రామం నుండి హంసలదీవివరకు సముద్రపు వారను 13 మైళ్లు కట్టవేసి వేలాది ఎకరాలు పంటభూములను సముద్రపు పోటునుండి కాపాడి యీ ప్రాంతాల వేల కుటుంబాల ప్రజలకు తిండి కొరత లేకుండా ఆదుకోవాలని కోరుతూ తీర్మానించారు.

పశ్చిమ గోదావరిజిల్లా రైతునాయకులు శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారి పట్ల అమానుషంగా ప్రవర్తించిన పోలీసులపై ప్రభుత్వం వెంటనే చర్యతీసుకోవాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

తదుపరి శ్రీ కొక్కిలగడ్డ కృష్ణమూర్తిగారు అధ్యక్షులుగానూ, శ్రీవాటుపల్లి వెంకటరత్నంగారు కార్యదర్శిగానూ గల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

సాయుధ పోరాటం మళ్ళీ వస్తుందని తాసిల్దార్ జ్యోతిషం

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో మాత్రమేనట

దేవరకొండ, జూన్ 19

ఈనెల 2వ తేదీన నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకా తాసీల్దారు తిమ్మక్కపురం గ్రామం వెళ్ళి స్థానిక గ్రంథాలయంలోనూ ప్రవేశించి వాల్ పోస్టర్లు, ప్లే కార్డులు, యిని కట్టబడిన కర్రలు తీసుకొని వచ్చి పోలీసుపటేలు ఆధీనం చేశాడు.

ఇటీవల జరిగిన నిర్మనగండ్ల ఉత్సవ సందర్భంలో యా ప్రాంతపు సౌకర్యం కొరకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ వలంటీర్లను నియమించింది. వారిచేత ఎర్రజండాలు తగిలించిన కర్రలువున్నవి.

తాశీల్దారు జ్యోతిషం

ఈ కర్రలను జూన్ 2వ తేదీన దేవరకొండ తాలూకా కమ్యూనిస్టులమళ్ళీ సాయుధ పోరాటాన్ని తేవటానికి ప్రయత్నిస్తున్నారని తాసీల్దారు జ్యోతిషం చెప్పేస్తున్నాడు. దీనికి కాంగ్రెసు నాయకులు వంత పాడుతున్నారు. దీనికి నిదర్శనం కావాలంటే ఉభయులూ కలసి గ్రంథాలయంలోని స్లేకార్డులు తగిలించిన కర్రలను, నిర్మనగండ్ల ఉత్సవంలో జెండా కర్రలు చేతబుచ్చుకున్న వలంటీర్లను ప్రత్యక్ష సాక్ష్యాలుగా పేర్కొంటున్నారు.

రామారావుగారు దేవరకొండ తాలూకా తాసీల్దారుగా వచ్చినప్పటి నుంచి కాల్దారులను తొలగించుటలో స్థానిక భూస్వాములకు మద్దతునిస్తూ వచ్చాడు. భూములతగాదాల్లో సయితం కాంగ్రెసు నాయకులు రైతుపక్షం భుజాన వేసుకొని బహిరంగంగా తిరగటానికి లైసెన్సు ఇచ్చాడు. మరోవైపు కాల్దారులకు అండగా నిలబడి దేవుళ్ళకు పెట్టి వారికి వ్యతిరేకంగా పోరాడుతున్న రైతుసంఘ కార్యకర్తలపై నిర్బంధాన్ని ప్రయోగించి ప్రజా ఉద్యమాన్ని అణచుటకు తీవ్రప్రయత్నాలుచేస్తున్నాడు.

రుగ్గలు ఆర్డరు

వెట్టిచేయ నిరాకరించిన వారి భూములనుబట్టు దేయుమనీ, రైతుసంఘానికి అండగా వున్నవారిపై నిర్బంధం ప్రయోగించాలనీ, గ్రామాధికారులు కాంగ్రెసు నిధుపున ప్రకారం జేయాలనీ తాసీల్దారు, పటేలు పట్వారీలకు తాఖీదులు పంపినట్లు తెలుస్తున్నది.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యుడు శ్రీ జఖుపాల్ సింగ్ ప్రకటన చేశారు.

విశాలాంధ్ర అమ్మకాన్ని ప్రోత్సాహ పరిచేందుకు సైకిల్ బహూకరణ

ముసిఒడ్డు నిడమానూరు గ్రామ ముఖ్యుని ఔదార్యం

ఒంగోలు, జూన్ 19

ఒంగోలు తాలూకా ముసిఒడ్డు నిడమానూరు పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ బెజవాడ సింగయ్యగారు 'విశాలాంధ్ర' దినపత్రిక అమ్మకాన్ని ప్రోత్సాహపరచడానికై ఒంగోలు 'విశాలాంధ్ర' ఏజెంటుకు ఒక సైకిలును బహూకరించారు.

గీత కార్మికులలో చీలికలు రేపడం అసమంజసం

శ్రీ గౌతు లచ్చన్న గ్రూపుచే పోటీ సంఘ స్థాపనకు నిరసన

భీమవరం, జూన్ 20

భీమవరంతాలూకా గరగపర్రు తాటిచెట్లం సహకార సంఘం అధ్యక్షులు శ్రీ గుత్తుల రెడ్డిగారు కల్లుగీత కార్మికులలో గౌతు లచ్చన్న ప్రభృతులు చీలికలు కల్గించే విధానం అవలంబించుతున్నారని నిరసిస్తూ ఈవిధంగా ప్రకటించారు.

ఇటీవల శ్రీ గౌతు లచ్చన్నగారు భీమవరం తాలూకాలో పర్యటించి అక్కడ చిరకాలంనుండి పనిచేస్తున్న కల్లుగీత కార్మికసంఘం ఉండగా మరొక సంఘాన్ని, కార్యాచరణ సంఘం అనే పేరుతో లేవదీశారు. అందులో నాకే మాత్రం తెలుపకుండా నన్ను సభ్యునిగా వేసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎట్టి రాజకీయ కులభేదాలు లేకుండా ఆంధ్రరాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం శాఖ అయిన జిల్లా సంఘం బహిరంగా పనిచేస్తున్న సందర్భంలో శ్రీ లచ్చన్న ప్రభృతులు మరొక సంఘం లేవదీయటం, గీత కార్మికుల్లో అనైక్యత తీసుకురావడం తప్పు చేయకూడదు. పైగా ఎవరిని సభ్యునిగా తీసుకుంటున్నారో వారికి తెలియకుండా కమిటీలో వెయ్యడం మరింత కూడనిపని. ఇది చాలా విచారకరమైన విషయం.

ఈ కార్యాచరణకమిటీతో నాకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తూ, శ్రీ గౌతు లచ్చన్నగారు ఇటువంటి ఐక్యతా వ్యతిరేక వైఖరిని అవలంబించవలదని ఐక్య ఉద్యమానికి దోహదం చేయవలసిందని కోరుతున్నాను.

భీమవరం తాలూకా గీత కార్మికసంఘ విస్తృత సమావేశం

భీమవరం తాలూకా కల్లుగీత కార్మిక సంఘ విస్తృత సమావేశం 18వ తేదీన పీనవాసరంలో శ్రీ చింతపల్లి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. తాలూకా కార్యదర్శి, వివిధ గ్రామాలనుండి వచ్చిన కార్యకర్తలు యిచ్చిన నివేదికలపై సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం జూలై 15వ తేదీనుండి రాష్ట్ర సంఘాల ఆదేశానుసారం ప్రత్యక్షచర్య జరుపుటకు తీర్మానించారు.

కల్లుగీత సత్యాగ్రహులను విడుదల చేయాలనీ, ఈ లోగా వారిని రాజకీయ ఖైదీలుగా చూడాలనీ కోరుతూ తీర్మానించారు.

నందికొండ ప్రాజెక్టు ప్రాధాన్యత

కేంద్ర ఆర్థిక మంత్రికి నెల్లూరు శాసనసభ్యుల వివరణ

నెల్లూరు, జూన్ 20

నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని కోరుతూ నెల్లూరుజిల్లా శాసన సభ్యులు శ్రీ బి. శంకరయ్య (కమ్యూనిస్టు), క్రోవి రామయ్యచౌదరి, స్వర్ణ వేమయ్య, కె. మణబ్రగం, జి. సి. కొండయ్య, పి. వెంకటస్వామిరెడ్డి, పాగ్లసెంటు సభ్యులు మంగళగిరి నాగదాసు (కమ్యూనిస్టు) గార్లు ఈ దినం కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు.

నందికొండ ప్రాజెక్టువల్ల నెల్లూరు జిల్లాలో సుమారు పందొమ్మిది లక్షల ఎకరాల భూమి సాగు అవుతుందని, తద్వారా ఆహారసమస్య పరిష్కారంకాగలదని ఆవినతిపత్రంలో తెలియజేశారు. భూమి గరిష్ఠపరిమాణాన్ని నిర్ణయించి, వెంటనే భూసంస్కరణలు అమలు పరచడానికి కేంద్రం తోడ్పడాలని, కేంద్రప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె ముట్టడానికి వీలుగా నెల్లూరును 'సి' తరగతి పట్టణంగా లెక్కించాలనికూడ కోరారు.

నందికొండ నిర్మాణ బాధ్యత

ప్రథమ దశవరకేనని కేంద్ర ఆర్థిక మంత్రి సూచన

నెల్లూరు, జూన్ 21

ఇండియా ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ నిన్నటిదినం ఇచ్చిన మాట్లాడుతూ, ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తి కాబోతున్నందున కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులేవీ ఎత్తుకొనే అవకాశం కనిపించదని చెప్పారు.

ఆవారవిషయంలో దేశం స్వయం సమృద్ధి పొందనే పొందింది గదా అని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డిగారి నాయకత్వాన నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యకర్తలు ఇచ్చిన వినతిపత్రానికి సమాధానంగా శ్రీ దేశముఖ్ పైవిధంగా చెప్పారు.

సోషలిస్టుప్రాజెక్టు నిర్మించాలని, జిల్లాలోని మెట్టతాలూకాలనుండా కొత్తగా రెండు రైలుమార్గాలు వేయాలని, చిన్న చెరువులను, మైనర్ పరిశ్రమను అభివృద్ధి పరచాలని వినతిపత్రంలో పేర్కొనబడింది.

కృష్ణానదిపై ఒక ప్రాజెక్టు ప్రారంభించేటందుకు ఒక రకంగా వీలు కలిగించబడిందని శ్రీ దేశముఖ్ చెప్పారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ముఖ్యంగా పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చివుండటంచేత ఆ ప్రాజెక్టును తానే పూర్తిచేస్తానని ప్రభుత్వం చెప్పజాలదన్నారు.

శ్రీ దేశముఖ్ తిన్నగా నందికొండ ప్రాజెక్టు ప్రస్తావితేచ్చి, దానికి 120 కోట్లరూపాయలు అవసరమవుతాయని, ప్లానింగ్ కమిషన్ ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని భరోసా ఇచ్చేటట్లు అగపడటంలేదని చెప్పారు. కేంద్రప్రభుత్వం ఆ ప్రాజెక్టులో ప్రథమదశను నిర్మించేటందుకు ఒప్పుకొనవచ్చునని, అందుకు సుమారు 12 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు.

ఆ ప్రాజెక్టును పూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుపట్టటంయితే, "ఏ ప్రాజెక్టూ లేదు" నిదానికి అర్థం చెప్పుకోవలసి వస్తుందన్నారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఆ ప్రాజెక్టును చేర్చిందేవిషయమై రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి అధికారం కలిగి వుంటుంది గనుక తమ కోర్కెలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వానికే నివేదించడం ఉచితమని రాయబారులకు చెప్పారు.

కరువు ప్రాంతాలకు నీటి వనరులు

ద్వితీయ ప్రణాళికను గురించి కేంద్ర ఉపమంత్రి సూచన

రాజకోట, జూన్ 20

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తుల కేంద్ర ఉపమంత్రి శ్రీ జె. యల్. పాతీ ఈ దినం ఇచ్చిన మాట్లాడుతూ దేశంలోని కరువు ప్రాంతాలలో, ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించే విషయమై నీటిపారుదల ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యత కివ్వగలుగుతుందని చెప్పారు.

రాజకీయ ప్రణాళికలో పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు ఏదైనా చేర్చలేకుతుందని తాను అనుకోవడం లేదన్నారు.

రేడియో

జూన్ 24 గురువారం

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయము:
6-55 స్వాగతము;
7-0 (తె. వా);
7-15 మద్రాసువలె
8-0 (ఆం. వా);
1-0 మద్రాసు వలె;
1-30 గీతాంజలి;
1-40 (హిం. వా);
1-50 (తె. వా);
4-0 గీతమంజరి;
5-30 త్యాగరాజకీర్తనలు
6-15 ప్రాంతీయవార్తలు
6-30 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-30 గానసుధ;
7-45 ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ప్రసంగం
8-0 ఆంధ్రదేశ జానపద గీతాలు;
8-30 కీర్తనలు;
9-0 (ఆం. వా);
9-30 సమాప్తి.

మద్రాస్(బి): (370.8 మీటర్లలో) ఉదయము:
6-55 స్వాగతము;
7-0 (తె. వా);
7-15 ఉదయగానము;
12-0 కార్మికులకు;
1-0 గీతమాలిక;
1-30 (ఆం. వా);
1-40 గీతమాలిక;
1-50 (తె. వా);
2-0 దిల్లీబా;
6-15 ప్రాంతీయవార్తలు
6-25 లలితగీతము;
6-30 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-45 సంధ్యాగానము;
9-35 గోష్ఠిగానం;
10-0 శ్రో॥ కోరిన పా॥
10-30 సమాప్తి.

హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయము:
6-55 సుప్రభాత్;
7-0 (తె. వా);
7-15 ఉదయగానం;
8-0 (ఆం. వా);
8-15 (హిం. వా);
12-30 వ్యాకులత;
12-50 (మ. వా);
1-0 (స్త్రీ) సంసార్;
1-50 (తె. వా);
5-45 గీత;
6-0 సాహిత్య కార్యక్రమ॥
6-40 స్థానిక ప్రకటనలు;
6-45 గ్రామసీమ;
7-0 (తె. వా);
7-15 గ్రామసీమ;
7-45 (తె. వా);
8-0 పుస్తకసమీక్ష (హిం)
8-30 ప్రసాదగీత్;
9-0 (ఆం. వా);
9-15 (శా. వా);
10-0 టి. సూర్యోదయ వీణ;
10-30 సమాప్తి

నందికొండ ప్రాజెక్టు పని వెంటనే ప్రారంభించాలి

లేబూరుసభ డిమాండు

నెల్లూరు, జూన్ 18

నెల్లూరు తాలూకా లేబూరు గ్రామంలో శాసనసభ్యులు శ్రీ స్వర్ణా వేమయ్యగారి అధ్యక్షతను మొన్న బహిరంగసభ జరిగింది. సభకు 2 వేలకు పైగా ప్రజలు వచ్చారు.

ప్రజాభ్యుదయ కార్యక్రమాలకొరకు కమ్యూనిస్టులు తదితర అతివాదులు శాసనసభలో కావించిన కృషిని గురించి అధ్యక్షులు శ్రీ వేమయ్యగారు వివరించారు.

శాసనసభ్యులు శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు మాట్లాడుతూ అమెరికన్ యుద్ధోన్మాదులు 3వ ప్రపంచ సంగ్రామం తీసుకురావడానికి కుట్రలు సాగిస్తున్నారనీ, ఈ నాడు శాంతిని కాంక్షించే ప్రజలంతా ఏకంగా నిలబడి ఆ యుద్ధోన్మాదుల కుట్రలను అరికట్టాలనీ అన్నారు.

ఈనాడు రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి వివరిస్తూ శ్రీయుతులు యస్. కాలేసా, టి. రాయప్ప, జి. పద్మనాభయ్యగార్లు సభలో ఉపన్యసించారు.

తదుపరి నందికొండ ప్రాజెక్టు పని వెంటనే ప్రారంభించాలని కోరుతూ తీర్మానం చేశారు.

అరకు లోయలో కొత్త సంస్కరణలు

ఆంధ్ర ప్రభుత్వ పథకం

కర్నూలు, జూన్ 21

విశాఖపట్నం జిల్లాయన్య ప్రాంతమైన అరకు లోయలో ఆంధ్రప్రభుత్వం ఈ ఏడాది కొత్త సంస్కరణ నొకదాన్ని ప్రవేశపెట్టి దాని ఫలితాలెలా వుండగలవో చూడదలిచిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికల వారితో మచ్చటిస్తూ చెప్పుకొచ్చారు.

ముత్తం ఏడువేల చదరపు మైళ్ళు వైశాల్యం కలిగిన ఈ అన్యప్రాంతంలో వుండే కొండవారు వ్యవసాయానికి కాని, తదితర నాగరిక వృత్తులు చేపట్టడానికి కాని ముందుకు రావడం లేదు. అందుకని "గిరిజన సంక్షేమం" కోసం ప్రభుత్వం లోగడ ఎన్ని ప్రయత్నాలు చేసినా సత్ఫలితాలు కలగలేదు.

ఇప్పుడు మైదాన ప్రాంత ప్రజలను అన్యప్రాంతానికి పంపి అక్కడవారికి కొంత భూమినిచ్చి సాగుచేయించాలని ప్రభుత్వం నిశ్చయించింది. దీన్ని ప్రత్యక్షంగా చూసిన కొండవారు తాము కూడా క్రమక్రమంగా వ్యవసాయాన్ని చేపట్టే అవకాశం వుందని ప్రభుత్వ అభిప్రాయం.

ప్రతి ఏటా 15 మంది చొప్పున మైదానప్రాంతాల వారిని అన్యానికి పంపి వారికి భూములివ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇలా ఇవ్వతలచుకొన్న భూమిని పరిమితి వుంటుంది. ఈ భూమిని స్వయంగా సేద్యంచేయవలసిందే కాని ఇతరులకు కౌలుకివ్వకూడదు. అయితే ఒకవేళ కౌలుకివ్వవలసినపరిస్థితులేన్నడైతే అన్యం వీలంటుగా వ్యవహరిస్తున్న కలెక్టరు అనుమతి పొంది కౌలుకిచ్చుకోవచ్చును.

ప్రస్తుతం ఈ పథకాన్ని అరకు లోయలోనే మాత్రమే పరిమితం చేయగలని, శ్రీకాకుళం, ఉభయగోదావరులలోని అన్యప్రాంతాలకు ఈ పథకాన్ని విస్తరించే విషయాన్ని తర్వాత ఆలోచించవచ్చునని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

అన్యప్రాంతంలో స్థిరనివాసులు

బంజరు భూముల పంపకానికి ఏర్పాట్లు

తాలూకాలలోను, జిల్లాలలోను చేయడానికి యోచన

కర్నూలు, జూన్ 21

బంజరు భూములు పంచడానికి తాలూకాలలోను, జిల్లాలలోను కావలసిన హంగు యేర్పాట్లను గురించి నేడు ఇక్కడ జరిగిన మంత్రులు, రెవిన్యూ అధికారుల సమావేశంలో ఆలోచించారు.

రాష్ట్రంలో నున్న బంజరులను భూమిలేని పేదలకు పంచడానికి ఆంధ్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది.

ఈ సమావేశానికి శ్రీయుతులు డిప్యూటీ మంత్రి సంజీవరెడ్డి, రెవిన్యూ మంత్రి బోటి రెడ్డి, విద్యాశాఖా మంత్రి యస్. బి. పి. పట్టాభిరామారావు, రెవిన్యూ కార్యదర్శి యం. టి. రాజు, రెవిన్యూబోర్డు సభ్యులు సి. యం. ఉన్నితన్‌గార్లు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాల జిల్లా కలెక్టర్లు హాజరైనారు.

బంజరు భూములు పంపకానికి కావలసిన యేర్పాట్లు, నిర్వహణ మొదలగు విషయాలను గురించి యీ సమావేశం చర్చించినట్టు తెలుస

"శత్రుసైన్యాలను అమెరికాయే పురికొల్పింది" : గౌతెమాలా అధ్యక్షుని రేడియో ప్రసంగం

గౌతెమాలా, జూన్ 21

గౌతెమాలా అధ్యక్షుడు జాకబ్ ఆర్బెంజ్, ఈవేళ రేడియోలో మాట్లాడుతూ "మా దేశంమీదికి ఈ శత్రు సైన్యాలను పురికొల్పింది అమెరికాయే" అని అన్నాడు.

శత్రుసైన్యాలను ఎదుర్కొనేందుకు సైనికోపయోగం కోసం తమ తమ కార్యాల్ని ప్రభుత్వాధీనం చెయ్యాలని కోరుతూ, ఈ నాటి నుండి మాన్వల్‌లా అమలు జరుపబడుతుందని, అధ్యక్షుడు ఆర్బెంజ్, ప్రకటన చేశాడు.

రైతు నాయకుని రేడియో ప్రసంగం

గౌతెమాలా ప్రభుత్వానికి తమ పూర్తి అండదండలున్నాయని, గౌతెమాలా రైతు నాయకుడు విలియాన్ జాన్ జాస్టిల్లో ఫ్లోర్స్ ఈవేళ ఒక రేడియో ప్రసంగంలో చెప్పాడు. జాతీయ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి, ఫ్లోర్స్ ఇంకా యిలా అన్నాడు.

"ప్రభుత్వానికి పూర్తి సహకారాన్నిచ్చేందుకు రైతులు అందరం సంసిద్ధంగా వున్నాం మా రైతులిదివరకే, ప్రభుత్వ సైన్యానికి సహకారం చేస్తున్నారు. శత్రువుల విమానాలు పడవేసిన ఎనిమిది పారాషూట్‌లను యిదివరకే మన సైన్యానికి రైతులు అప్పగించారు.

ఊరూరి నుండి వలంటీర్లు

"మా రైతుసంఘం వున్న ప్రతి ఊరి నుండీ మాతృదేశ సంరక్షణార్థం వలంటీర్లు కొల్లలు కొల్లలుగా చేరుతున్నారు. మన సైన్యం అంటేనూ, సైన్యానికున్న దేశభక్తంటేనూ మాకు పూర్తి విశ్వాసం వుంది.

"శత్రు సైన్యాలు జూన్ 25 కే గౌతెమాలా పట్టణాలలోకి వస్తాయని శత్రువుల రేడియో చెబుతోంది. అవన్నీ వట్టి అబద్ధాలు. వాళ్లే నెల 25 వ తేదీకే గాదు, ఏ నెల 25వ తేదీకికూడా మన జాతీయ భవనంలోకి అడుగుపెట్టలేరు."

సరిహద్దుల దిగ్బంధం

బ్రిటిష్ హోండురా సరిహద్దుల్ని గౌతెమాలా ప్రభుత్వం మూసివేసిందని అధికార పూర్వకంగా తెలుస్తోంది.

గౌతెమాలా పట్టణంలో ప్రశాంత వాతావరణం

"భయపడవలసిన అవసరం ఏమీ లేదు. కాబట్టి కొట్లన్నీ తెరచి ఎప్పటిలా వ్యాపారం సాగించుకోవచ్చును" అని 'గౌతెమాలా వాణి' ఈవేళ ఒక ప్రకటనను ప్రసారంచింది.

రాయిటర్ విలేఖరి పంపే వార్తల ప్రకారంగూడా, పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా వేవుంది. కొట్లన్నీ తెరచే వున్నాయి. ప్రజలు తమ తమ పనులు ఎప్పటిలా నిర్వర్తించుకుంటున్నారు. ఈవేళ విమానదాడులేమీ జరగలేదు. కాని విమానదాడి హెచ్చరికలు మాత్రం రెండు మూడుసార్లు జరిగాయి.

ప్యుయెర్టో బారియోలో యుద్ధం

పశ్చిమతీరంలో ముఖ్యమైన రేవు పట్టణం, ప్యుయెర్టోబారియో, తమ వశమైనదని శత్రుసేనలు చేసిన ప్రకటన అబద్ధమేనని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. ఈవేళ ప్రభుత్వ సేనలు కొన్ని ఆ రేవుపట్టణం వైపుకు సాగిపోతున్నాయి. అక్కడ యుద్ధం యింకా ముమ్మరంగా సాగుతూనే వుంది. ఇంతవరకూ అక్కడి శత్రుసేనల్ని అరికట్టేందుకు పోలీసు సైన్యమే సరిపోయింది.

గౌతెమాలా రైతుల వీరోచిత పాత్ర

'గౌతెమాలా వాణి' ఈ క్రింది వార్తల్ని ప్రసారం చేసింది.

"శత్రుసైన్యాల చేతి పిచ్చిపనుల కన్నింటికీ మా రైతులు సరైన సమాధానం యిస్తున్నారు.

శత్రుసైన్యాలు హోండురా సరిహద్దుల్లోని గ్రామాలమీద పడినప్పుడు మా రైతులు చేతికి దొరకిన ఆయుధాలతో శత్రువులను ఎదుర్కొన్నారు. అందుచేతనే శత్రుసైన్యాలు ముందుకు రాలేకపోయాయి.

శత్రుసైన్యాధిపతి ఇప్పటికీ హోండురాలోనే వున్నాడు

'గౌతెమాలా వాణి' ఇంకా యిలా అన్నది:

"శత్రుసైన్యాలకు అధిపతినని చెప్పుకుంటూన్న కలోనెల్ కార్లాస్ ఇంతవరకూ గౌతెమాలా గడ్డమీద అడుగుపెట్టలేదు. గౌతెమాలా గడ్డమీద అడుగుపెట్టివుంటే, ఆ మరుక్షణంలోనే అరెస్టు చేయబడేవాడు. మన సైన్యాలు ముఖ్యప్రదేశాలన్నింటిలోనూ యుద్ధానికి సన్నద్ధమై మోహరించి వున్నాయి."

శత్రుసైన్యాల బూకరింపులు

గౌతెమాలాలో మూడింట రెండు వంతులు తమ వశమైపోయినదనీ, గౌతెమాలా పట్టణంలోనే యుద్ధం జరుగుతోందనీ శత్రుసైన్యాలు శుద్ధ అబద్ధ వార్తల్ని ప్రచారం చేస్తున్నాయి. కాని గౌతెమాలాలోనేవున్న రాయిటర్ విలేఖరి పంపే వార్తల్ని చూస్తే ఇదంతా శత్రుసైన్యాల బూకరింపు మాత్రమేనని తెల్లబోతుంది. రాయిటర్ విలేఖరి పంపే వార్తల ప్రకారం

"ప్యుయెర్టో బారియో, కారిబ్బియన్, గౌతెమాలా పట్టణాలకు మధ్యగావున్న 'జకాపా' పట్టణంలో త్వరలోనే తీవ్రమైనయుద్ధం ప్రారంభం కావచ్చును.

"ప్రభుత్వసేనలు ప్రభుత్వానికి ఎగువ తిరుగుబాటుదారు చిచ్చనవార్తలలో సత్యం లేశం గూడాలేదు. ప్రభుత్వ సేనలు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాయి; బలపరుస్తాయి.

"ప్రస్తుతం హోండురాసరిహద్దుల్లో గౌలాన్ పట్టణం (జనాభా 3 వేలు)లో యుద్ధం జరుగుతోంది.

ప్రభుత్వ సేనల తిరుగుదాడి

ప్రభుత్వసేనలు తీవ్రంగా తిరుగుదాడిని ప్రారంభించాయి. శత్రుసేనలు వస్తున్న మూడుమార్గాలనూ ప్రభుత్వ సేనలు మూసేశాయి.

'గౌలాన్' దగ్గర శత్రుసేనలు తీవ్రంగాపోరాడి, చివరికి తిరోగమనం చేశాయి. కారిబ్బియన్, ప్యుయెర్టో బారియో రేవు పట్టణాల వద్దగూడా శత్రుసేనలు వెనక్కు నెట్టబడ్డాయని 'గౌతెమాలావాణి' వార్తల్ని బట్టి తెలియవస్తోంది. వైమానికాయుధాలను తీసికొనివచ్చి ఒక హోండురా జాతీయ ప్రభుత్వసేనలు పట్టుకొని వశం చేసుకున్నాయి.

గౌతెమాలా పట్టణం మీద బాంబులు కురిపించాలని వచ్చిన శత్రు విమానం, ప్రభుత్వ సేనలుపయోగించిన విమాన విధ్వంసక శతఘ్నితో దెబ్బతిని, యిక యెక్కువదూరం ఎగిరేందుకు వీలులేక మెక్సికోలో దిగిపోయింది. ఆ విమాన చోదకులిద్దరూ ఉత్తర అమెరికన్లే నట; వారిద్దరినీ మెక్సికో ప్రభుత్వం బందీలను చేసింది.

క్రిందటి సాయంత్రం నుండి అనేక పారమానాలు ప్రభుత్వ సేనలను గౌతెమాలా నుండి ఆయా యుద్ధరంగాలకు తీసికొని వెళ్తున్నట్లు తెలుస్తోంది.

భద్రతాసమితి తీర్మానంపై గౌతెమాలా అభిప్రాయం

అమెరికన్ రాజ్యాల సంఘంలో గౌతెమాలా ప్రతినిధి, సెనార్ ఆల్ఫ్రెడో వొకానో యిలా అన్నాడు: "భద్రతా సమితి చేసిన తీర్మానంతో ఈ దాడీ, రక్తపాతమూ ఆగకపోయేట్లయితే ఇంతకంటే తీవ్రమైన చర్యతీసికోవలసిందిగా మళ్ళీ భద్రతా సమితిని మా ప్రభుత్వం కోరుతుంది."

గౌతెమాలాలో జరిగే రక్తపాతాన్ని వెంటనే ఆపివేయవలసినదని, భద్రతా సమితిలో సభ్యత్వం వున్న దేశాలు రక్తపాతాన్ని ప్రోత్సహించే ఏ కార్యక్రమంలోనూ పాల్గొనకూడదనీ ఫ్రాన్స్ ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతాసమితి ఏకగ్రీవంగా ఆమోదించిన వార్తను నిన్నటి 'విశాలాంధ్ర'లో ప్రకటించాం - సం.

ఈ తీర్మానాన్ని గురించి గౌతెమాలా ప్రతినిధులు యిలా వ్యాఖ్యానించారు: "భద్రతా సమితి ఇంతకంటే మూర్ఖమైన తీర్మానాన్ని చేయవలసింది. అప్పుడు మాదేశానికి మరింత సహాయం చేసినట్లుండేది. ఈ విషయ పరిస్థితులు, ప్రతివారూ హృదయ పరివర్తనచేసుకుంటే అంతా చక్కనౌతుందన్న మాత్రాన చక్కబడవు.

అమెరికన్ పత్రికలలోనే అమెరికన్ చర్యలపట్ల నిరసన

గౌతెమాలాపై జరిగే దాడితో సంబంధమూ లేదు అమెరికన్ దేశీయదళాల శాఖనాయకుడైన వెస్టబ్రూక్ కబుర్లనూ, సంగతాచి మాటలనూ వినుకున్నారు. అమెరికన్ పత్రికలీ వ్రాస్తున్నాయి: "గౌతెమాలా ఎక్కడుందో మాకు తెలియదు, ప్రస్తుతమిలా అమెరికా అవలంబించిన విధాన ఫలితంగా, లాటిన్ అమెరికాలోని వారందరూ ఈ దోపిడీకంతటికీ అమెరికాయే బాధ్యురాలని చెప్పుకు అంటారు" అని 'న్యూయార్క్ టైమ్స్' వ్రాసింది.

"లాటిన్ అమెరికా ఇలాంటి 'సాయుధ తిరుగుబాటు' ల సాంప్రదాయాన్ని వీధుగడపటం మంచిదిగాదు. ఆర్బెంజ్ ప్రభుత్వాన్ని పడగొట్టడం మంచిదే కావచ్చును. ఐనా అమెరికా మరింత నిగ్రహాన్ని చూపవలసి వచ్చుయిది" అని 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక అన్నది.

ప్రజాసభ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 21

ప్రజాసభ ఏడవ సమావేశం ఆగస్టు 23 వ తేదీన ప్రారంభమై సెప్టెంబరు 30 వ తేదీవరకూ కొనసాగుతుంది.

ప్రజాసభ 29 రోజులు సమావేశమవుతుంది. ఇందులో అయిదురోజులు అధికార సభ్యుల బిల్లులకు కేటాయించబడింది.

కంపెనీల బిల్లూ, క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ బిల్లూ ప్రస్తుతం ఉభయసభల సంయుక్త సిఫార్సులసంఘం పరిశీలన క్రింద ఉన్నాయి. ఈ రెండు బిల్లులతో పాటు రాజ్యసభ ఆమోదించిన ప్రత్యేక వివాహాలబిల్లూ, పారిశ్రామిక తగాదా సవరణ బిల్లూ ప్రజాసభలో ఈసారికి చర్చకు వస్తాయి.

బ్రిటిష్ కామన్స్‌సభలో గౌతెమాలాపై చర్చలు

లేబర్ పక్షసభ్యుల ప్రశ్నపరంపరలకు ఈడెన్ సందిగ్ధ సమాధానాలు

లండన్, జూన్ 21

గౌతెమాలా సమస్యను గురించి, ఈ వేళ బ్రిటన్ కామన్స్‌సభలో చర్చ జరిగింది. ప్రతిపక్ష నాయకుడు, ఆట్లీ, అడిగిన ప్రశ్నలకు జవాబు చెబుతూ, బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆంథొనీ ఈడెన్ "గౌతెమాలాలో సైనిక సంఘర్షణ జరగవచ్చును" అని అన్నాడు.

"అసలీ గౌతెమాలా వ్యవహారం యేమిటి? ఆ దేశంలో జరుగుతున్నది అంతర్యుద్ధమా? లేక పొరుగురాజ్యాలు చేసే దురాక్రమణా? ఈ వ్యవహారం వెనకవున్న అసలు పరిస్థితులేమిటి?" అని ప్రతిపక్ష నాయకుడు, ఆట్లీ ఈవేళ కామన్స్ సభలో ప్రశ్నించాడు.

"ఒకవైపున 6 వేలూ, మరోవైపున 5 వేలూ సైన్యాలున్నట్లు కనబడుతోంది. ఇంకా కొంత సమాచారం వచ్చేవరకూ యిలాంటి విషయాల్ని గురించి మాట్లాడటం మంచిదికాదు" అని ఈడెన్ సమాధానం చెప్పాడు.

లేబర్ పార్టీకి చెందిన జె. బి. హైండ్ మాట్లాడుతూ "ఈ సమస్యను అమెరికన్ రాజ్యాలసంఘానికిపంపాలనే సూచనకు బ్రిటిష్ ప్రభుత్వం ఎందుకంగీకరించింది? భద్రతా సమితే దర్యాప్తు చెయ్యాలనే విషయాన్నెందుకని బలపరచలేదు?

"గౌతెమాలాకు కూడా భద్రతా సమితిలో సభ్యత్వం వుందిగదా; వినప్పుడు యిప్పుడు గౌతెమాలామీద జరుగుతున్నదాడి భద్రతా సమితి మీద జరుగుతూన్నట్లు కాదా?" అని ప్రశ్నించాడు.

"బ్రిటిష్ ప్రభుత్వచర్య సరైనదేనని నా వుద్దేశం" అని ఈడెన్ బదులు చెప్పాడు. "సోవియట్ దేశం 'వీటో'ను వుపయోగించక పోయినప్పటికీ, ఈ సమస్య భద్రతాసమితి చేతుల్లోనుండి జారేదికాదు" అని గూడా ఈడెన్ అన్నాడు.

"గౌతెమాలా సమస్యను గురించి భద్రతాసమితి చర్చించ నవసరంలేదు; ఈసమస్యను అమెరికన్ రాజ్యాల సంఘమే పరిష్కరించాలి." అంటూ భద్రతాసమితిలో ఒక ప్రతిపాదన చేసిన బ్రెజిల్ దేశం మడతపేచీని, సోవియటు రష్యా నిన్నటి భద్రతా సమావేశంలో 'వీటో' చేసింది.

మరో లేబర్ పక్ష సభ్యుడు, మైఖేల్ ఫూట్ "ఈదాడికి సాయం చేయవద్దని హోండురా రాజ్యానికి చెప్పాలి" అనేసూచనను చేస్తూ "హోండురా నుండి బయల్దేరినసైన్యాలే గౌతెమాలా మీద దాడి చేస్తున్నాయని అన్ని పత్రికలూ వ్రాస్తున్నాయి" అని అన్నాడు.

మైఖేల్ ఫూట్‌కు సమాధానం చెబుతూ ఈడెన్ యిలా అన్నాడు: "పత్రికల వార్తలమీద ఆధారపడి మన మేమీ చేసేందుకు వీలులేదు. పరిస్థితులెలా పరిణమించుతాయోవేచిచూడాలి. అవసరమనుకున్న చర్యలను భద్రతా సమితి తీసుకుంటుంది. గౌతెమాలా మీద దాడిజేసే వారందరూ గౌతెమాలా జాతీయులు కాకపోవచ్చును. కాని వారు జాయకుడు మాత్రం గౌతెమాలా జాతీయుడే.

"ఐనా యిలాంటి పరిస్థితులు లాటిన్ అమెరికాలో తుత్పన్నమవటం అపూర్వం యేమీకాదు." అని ఈడెన్ అనగానే సభంతా గొల్లున నవ్వింది.

ఐక్య కర్ణాటక రాష్ట్రం

మైసూరు ప్రభుత్వం జాప్యానికి కర్ణాటక కమ్యూనిస్టు కమిటీ నిరసన

బెంగుళూరు, జూన్ 21

ఐక్య కర్ణాటక రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన విషయాలను సేకరించడానికి మైసూరు ప్రభుత్వం ఒకకమిటీని నియమించడాన్ని నేడు కర్ణాటకరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ విమర్శించింది.

ఐక్యకర్ణాటక రాష్ట్ర నిర్మాణాన్ని జాప్యంచేసే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈచర్యను తీసుకొన్నదని కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది.

రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ గత అయిదురోజులుగా యిక్కడ సమావేశమవుతున్నది.

కమిటీ విడుదలచేసిన ప్రకటనలో యింకా యిలావుంది:

ఐక్య కర్ణాటక రాష్ట్రం కావాలని ఎంతోకాలంగా కన్నడ ప్రజలంతా గాఢంగా వాంఛించుకున్నారు.

ఐక్యకర్ణాటక రాష్ట్ర నిర్మాణంపట్ల ప్రభుత్వం తీసుకొంటున్న వైఖరి ప్రజలలో చాల అపోహలకు కారణమవుతోంది.

కన్నడ ప్రజల కందరికి కలిపి ఒకే రాష్ట్రం ఉండాలన్న విషయాన్ని ప్రజలంతా రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్‌కు నచ్చజెప్పడానికి యత్నించవలసిందిగా కమిటీ విజ్ఞప్తి చేసింది.

కూర్గు ప్రత్యేకరాష్ట్రంగా ఉండాలన్న వాదన కూర్గు ప్రజల ప్రయోజనాలకే విరుద్ధమైనదని కమిటీ తన ప్రకటనలో స్పష్టపరచింది.

అమెరికా నిపుణుల ఉద్యోగాలకు స్వస్తి

న్యూఢిల్లీ, జూన్ 21

భక్రానంగల్ ప్రాజెక్టులో పని చేస్తున్న పదిమంది అమెరికన్ సాంకేతిక నిపుణులు పని నుండి తొలగించబడ్డారని నేడు భక్రా కంట్రోలుబోర్డు ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఈఉద్యోగులలో కొందరి ఉద్యోగ కాలపరిమితి ముగిసింది. మరల వారి ఉద్యోగకాలాన్ని పొడిగించడం వాంఛనీయం కాదని బోర్డు భావించింది. అలాగే ఉద్యోగకాల పరిమితి ఇంకా ముగియనివారినికూడా కొన్ని సన్నమైన కారణాలతోనే పనులనుండి తొలగించడానికి నిర్ణయించబడిందని ఆపత్రిక ప్రకటనలో పేర్కొనబడింది.

మరో ఎనిమిదిమంది ప్రత్యేకనిపుణులు ఇటీవలనే రాజీనామాలు చేసుకున్నారు. వారు త్వరలోనే ఇండియాకు రానున్నారు.

102 మంది అమెరికన్ నిపుణుల ఉద్యోగాలకు స్వస్తిచెప్పబడిందని అమెరికా పత్రికలలో ప్రకటించబడిన వార్తలపట్ల భక్రా కంట్రోలుబోర్డు ఈప్రకటన చేసింది.

వియత్‌మిన్, ఫ్రెంచి సైనికుల ఒడంబడిక

వియత్‌నామ్ సరిహద్దు రేఖ మొదలైన సమస్యలపై

జెనీవా, జూన్ 21

వియత్‌నామ్‌లోని సైనికులను తిరిగి గుమిగూర్చే విషయంలోను, సరిహద్దు రేఖను నిర్ణయించుటలోను, వియత్‌మిన్, ఫ్రెంచి సైనిక ప్రతినిధులమధ్య ఒడంబడిక దాదాపు కుదిరినట్లు తెలుస్తూంది.

గత మూడు వారాలుగా ఇరుపక్షాల సంప్రతింపులు కొనసాగించుకున్నారు. సరిహద్దురేఖ నిర్ణయించుటలో, సాధ్యమైనంతమేరకు ఆ రేఖను తిన్నగా ఉండేందుకై, ఆయా పక్షాలు కదులుకొనే ప్రదేశానికి పరిహారం విషయం కూడా ఒడంబడికకువచ్చారు. సరిహద్దు రేఖకు ఇరుప్రక్కలా మూడు లేక నాలుగు కిలోమీటర్ల వెడల్పున నిష్పైనికి ప్రాంతంగా పరిగణించడానికి కూడా ఇరుపక్షాలూ అంగీకరించాయి. తమ తమ మండలాల పరిపాలనా నిర్వహణకు ఆయా పక్షాలే బాధ్యతవహించాలి.

వియత్‌మిన్ పక్షం చాలావరకు ఫ్రెంచి కోర్కెలను అంగీకరించి సుహృద్భావం చూపెట్టింది. అయినప్పటికీ అంగీకరించిన ఈ మరతులను కాగితంపై పెట్టడానికి ఫ్రెంచి పక్షం అంగీకరించడం లేదు. ఫ్రెంచిప్రధాని మెండే ఫ్రాన్స్ ఇచటికి వచ్చేవరకూ, వేచియుండాలని వీరంటున్నారు.

చౌ ఎన్ లైతో వియత్‌మిన్, లావోస్, కంబోడియా ప్రతినిధుల చర్చలు

నేటి రాత్రి, చైనా ప్రధాని చౌ-ఎన్-లైతో వియత్‌మిన్, లావోస్, కంబోడియా ప్రతినిధులు విందారగించనున్నారు. లావోస్, కంబోడియాలపై శనివారం కుదిరిన ఒడంబడికను వీరు చర్చించుతారట.

అమెరికా ప్రతినిధి నాయకుడు బెడెల్ స్మిత్ వెళ్లిపోగానే, ఈ నాల్గు దేశాలమధ్య ప్రత్యక్ష సమాలోచనలు ప్రారంభమైనాయి. శనివారం ప్రకటనలో అస్పష్టంగా పేర్కొన్న అంశాలపై వీరు చర్చించ ప్రారంభించారు. వీరు చర్చించిన అంశాలివి:

1. ఏయే సైనిక ప్రతినిధులు సమావేశం కావాలి?

2. ఎక్కడ సమావేశం కావాలి.

లావోస్, కంబోడియాలలో ప్రజాప్రతిఘటన సేనలంటూ లేవనీ, అందుచే పై రెండు దేశాల సైనిక ప్రతినిధులతో వియత్‌మిన్ సైనిక ప్రతినిధులే చర్చించాలని అమెరికా, లావోస్, కంబోడియాలు ఇదివరలో వాదించుతూ వచ్చాయి.

లావోస్, కంబోడియాలలో స్థానిక ప్రతిఘటన సేనలున్నాయని వియత్‌మిన్, చైనాలు వాదించాయి. వాటి ప్రతినిధులతో, యుద్ధరంగంలో అక్కడి కక్షిదారు సంప్రతింపులు జరపాలనికూడా వాదించాయి.

ఇపుడు నాల్గుదేశాలమధ్య జరుగుతున్న సంప్రతింపుల ధోరణి యింకా స్పష్టం గాకపోయినా, సుహృద్భావంతో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తూంది.

లావోస్, కంబోడియా ప్రతినిధులకు, వియత్‌మిన్ ప్రతినిధులకు ప్రత్యక్ష సంబంధం ఈ సమావేశం వల్లనే సాధ్యమయింది. చౌ-ఎన్-లై మధ్యవర్తిత్వం వల్లనే ఇది సఫలమయిందని అనుకొంటున్నారు. వియత్‌మిన్‌ల తరఫున ఉపప్రధానిఫామ్‌వాన్ డాంగ్, కంబోడియా విదేశాంగమంత్రి టెవ్ ఫాన్, లావోస్ ఉపప్రధాని ఫీ సన్నికోనేలు హాజరయ్యారు.

ఇది ఇలావుండగా ప్రాక్పశ్చిమ దేశాల ప్రతినిధులు నేటి ఇండోచైనా వ్యవహారాలసభపై సంప్రతింపులు ఆంతరంగికంగా కొనసాగించుకున్నారు.

బ్రిటిష్ మంత్రి రీడింగ్ ప్రభువు ఫ్రెంచి, సోవియటు, అమెరికా ప్రతినిధులతో మాట్లాడాడు.

నేటి సమావేశం 17 వ రహస్య సమావేశం. నేటి సమావేశానికి బ్రిటన్, సోవియట్, అమెరికాల అగ్రదేశాల ముఖ్యనాయకులెవరూ హాజరు కావడం లేదు. వారు తమ తమ దేశాలకు వెళ్ళిపోయారు. ఫ్రెంచి మంత్రివర్గం రాజీనామా నిచ్చివుండటంవల్ల ఇంకా పదవి ప్రతినిధి ఇక్కడ లేడు.

వాషింగ్టన్ చర్చలకై బ్రిటిష్ మంత్రివర్గ సన్నాహం

లండన్, జూన్ 21

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తోను, విదేశాంగమంత్రి డల్లెస్‌తోను ఆగ్నేయ ఆసియా భవిష్యత్తును గురించి చర్చించడానికి బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌కు, విదేశాంగమంత్రి ఈడెన్‌కు బ్రిటిష్ మంత్రివర్గం నేడు అధికార మిచ్చింది.

జెనీవాసభ సంప్రతింపులలో అభివృద్ధికన్పించిన ఫలితంగా, మరోప్రత్యామ్నాయచర్చకు పాశ్చాత్యదేశాలు దిగడంకన్నా జెనీవాసంప్రతింపులను ఇంకా కొనసాగించాలని మంత్రులు భావించారు.

వియత్‌నామ్, లావోస్, కంబోడియాలలో సైనికులను తిరిగి గుమిగూర్చడం గురించి, తరలింపుగురించి, జూలై 10 వ ఫలితాలు తేలేవరకు ఆగ్నేయ ఆసియాపై కొత్త నిర్ణయం ఏమీ తీసుకోరాదని బ్రిటిష్ మంత్రివర్గం అంతా అభిప్రాయపడుతోంది.

అయితే ఆగ్నేయ ఆసియా రక్షణ కూటమిని గురించి బ్రిటన్, అమెరికాలు చర్చించడానికి మాత్రం బ్రిటన్ సిద్ధంగా వున్నదట. అంతేగాని, ఆగ్నేయా కూటమిలో బహుళా చేరగల దేశాలను సమావేశ పరచడానికి బ్రిటన్ వ్యతిరేకించుతుందట.

నిన్ననే లండన్‌కు జెనీవానుండి తిరిగి వచ్చిన ఈడెన్, బ్రిటిష్ మంత్రివర్గానికి తన నివేదికను ఇచ్చాడు. కామన్స్‌సభలోని ప్రధాని గదిలో మంత్రివర్గం సమావేశమయింది.

అంతకుపూర్వం ఈడెన్, బ్రిటిష్ ప్రధానిని కలుసుకొని ఈ విషయమై చర్చలు జరిపాడు.

గురువారంరాత్రి చర్చిల్, ఈడెన్‌లు విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరుతున్నారు.

బుధవారంనాడు విదేశాంగ వ్యవహారాలపై కామన్స్‌సభలో చర్చజరిగినప్పుడు, ఈడెన్ జెనీవాసభపై నివేదిక ఇస్తాడు. ఈవిషయంకూడా బ్రిటిష్ మంత్రివర్గం చర్చించింది.

సెయిగాన్, జూన్ 20

ఇండియాలో విదేశీయుల ఆధ్వర్యాన నడుస్తున్న నూలు మిల్లుల నన్నింటిని ప్రభుత్వం వశపరచుకొని జాతీయం చేయాలని కోరుతూ ఈ దినం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్‌కు సెయిగాన్ జిల్లా చేనేత సంఘం అధ్యక్షులు ఒక వినతి పత్రం అందజేశారు.

మిల్లు ధోవతులు, చీరెల దిగుమతిపై ఆంధ్రలో నిషేధం విధించాలని, మిల్లు బట్ట వెలకు, చేనేతబట్ట వెలకు మధ్య తేడా వుండనియరాదని, ప్రభుత్వం చేనేత సొసైటీలకు మంజూరు చేస్తున్న అప్పులకు వడ్డీ కట్టుకోరాదని కూడ ఆ వినతి పత్రంలో కోరారు.

సర్వీసు రిజిష్టరు పోయింది

నేను మైలవరమునుండి మానికొండ వెడుతుండగా 19-6-54 న విజయవాడ పోయే MDK 1895 కారులో ప్రయాణము చేయునప్పుడు నెం. 4557/48 ఐ. మరియమ్మ అను పేరుగల సర్వీసు రిజిష్టరు, ఒక డైరీ కలబేతి సంచి పోయినది. కొంకినవారు క్రింద చిరునామాకు పంపగోరుదును.

ఐ. మరియమ్మ, టీచరు
H. A. E. స్కూలు
శ్రీరాయనగూడెము
Nణపురం (పోస్టు) కృష్ణాజిల్లా.

USE ALWAYS
BATSONS
CREPESOLED SHOES
SOLE AGENTS FOR ANDHRA AREA
NAGESWAR STORES
GANDHINAGAR — VIJAYAVADA-2

AFCO
న్యూస్ ప్రింటు
రష్యా, జెకోస్లోవేకియా, పోలాండు, రుమేనియా, కెనడా, అమెరికా, స్కాండినేవియా మరియు ఆస్ట్రేలియా యింకా అనేక రకముల పేపరు దయారుచేయు దేశములని.
నిలకడైన ధర
సకాలమున సరుకు
నాణ్యమైన సరుకు
న్యూస్‌ప్రింటు, పేపరు, బోర్డులు, అల్యూమినియం ఫాయిల్సు
పెద్ద పరిమాణములుగా లభించును.
వివరాలకు:
M/s అబ్దుల్లాభాయిఫిదాలి అండ్‌కో,
యిండెంటింగు: 18 ప్రిన్సెప్ వీధి
హోల్‌సేల్: 24 సుతార్‌చాల్
బొంబాయి - 2
ఫోన్ నెం. 24407 - 21931
టెలిగ్రాం: 'PAPERPORT'

నగరంలో సినిమాలు 23—6—54

శ్రీ విజయ టాకీస్
గొప్ప యింగ్లీషు సీరియల్
Lightenina Warrior
పెంపుడు వీరుడు
2 ఆటలు

శ్రీ లీలామహల్
YANKEE BUCCANEER
సముద్ర దోపిడి
పంచరంగులు 3 ఆటలు

శ్రీలక్ష్మీ టాకీస్
బ్రతుకు తెరువు
నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు
రేపటి వారం 2 ఆటలు

శ్రీమారుతి సినిమా
పూజా
భరత్‌భూషన్, పూర్ణిమ
3 ఆటలు

శేష్ మహల్
SHART షర్ట్
శ్యాము, దీపక్, శశికళ
3 ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
పాతాళభైరవి
రామారావు, మాలతి, రేలంగి
2 ఆటలు

శ్రీఈశ్వరమహల్
అందాజ్
కొత్తబాటి
దిలీప్, రాజ్‌కపూర్
2 ఆటలు

గుంటూరు సినిమాలు

శ్రీలక్ష్మీపిక్చర్ ప్యాలెస్
శోభ (హిందీ)
ఉషారాణి, అశ్వత్థాచార్య
2 ఆటలు

ప్రభాకర్ టాకీస్
Captain Marvel
2 ఆటలు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, బకింగ్ హాం పేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.

బజారు ధరలు

విజయవాడ, జూన్ 22

(రుశ్యాన్నం X.1-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై
మేలిమి : తోలా	82	12	0
మోసా	81	0	0
వరహం	58	0	0
వెండి : 100 తులములకు	151	0	0
1 తులము	1	9	6

ధాన్యం ధరలు

24 నెంబరు	22	0	0
వంకసన్నాలు	19	8	0
12 నెంబరు	19	0	0
అక్కుళ్ళు	19	0	0
తనుము	19	0	0
కొడామణి	18	8	0

బియ్యం ధరలు

24 నెంబరు	54	0	0
వంకసన్నాలు	47	0	0
12 నెంబరు	45	0	0
అక్కుళ్ళు	44	8	0
తనుము	44	0	0
కొడామణి	44	0	0

అపరాల ధరలు

మినుములు 240 పౌ	41	12	0
కందులు	21	0	0
నల్లపెసలు (మాగాని) 28/-	32	0	0
పచ్చపెసలు 280 పౌ	29	0	0
పచ్చపెసలు (పెట్టని) 30/-	32	0	0
శెనగలు	33	0	0
ధనియాలు 90 పౌనులు	26	0	0
ఉలవలు 26/-	27	0	0
ఆవాదాలు	30	0	0
పంచదార (ఉయ్యూరు)	81	12	0
బెల్లం మణుగు	6	4	0
మిర్చి	22	0	0

వేరుశనగ ధరలు

వేరుశనగపప్పు 177 పౌనులు	55	0	0
,, నూనె మణుగు	14	2	0
,, కేక్ 160 పౌనులు	16	8	0
,, కుడిపిండి 160 ,,	18	8	0
కొబ్బరికాయ 1000 అమలాపురం	150	0	0
పొలకొల్లువి ,,	145	0	0
కొబ్బరినూనె డబ్బా	29		0
పెద్దల్లి మణుగు	3	8	0
పీరుపల్లి పొయలు మణు	1	9	0